శ్రీ

పాంచాలీపరిణయము.

ఇది

రాజవాహనవిజయమును రచియించి

"గీ, అల్లసానివాని యల్లికబిగిసొంపు
ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహాదువును
గాకమానిరాయ నీకె కలదు."

అని ప్రఖ్యాతి గాంచిన

కాకమాని - మూర్తికవిచేత

రచియింపఁబడినది.

రాజమహేంద్రవరము :
శ్రీ వివేకవర్ధనీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1894

దీని వెల 6 అణాలు.

నాం పద్య దేవము [illegible] యనుప ప్రేష్టునగు

మహా [illegible] (శ్రీ) దేవయ [illegible] కైగా

స (శ్రీ) కృష్ణ దేవరాయలు ఉయ్యాల (శ్రీ) [illegible]

నా చెలి యమునను దశార్ధ్రయుగా

ఖై॥ ౧ - ౩౦ - 10 - 1781

వెలుగం - శ్రీ -

పాంచాలీ పరిణయము.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీరంగేశుఁడు చంద్రపుష్కరిణికా భృంగీత సంగీత భం
గీ రమ్యశ్రుతికాత్మ నాభి భవభూగీతాశ్రయుత్కృష్టుఁడ
ర్ణోరాశిప్రణిమాన సహ్యగిరి సూనుక్రోడ దృక్కర్ణ శ
య్యారంగ స్మకుటోపధానిత భుజాందర్పించు మాకిష్టముల్.

॥ తన కోదండముఁ ద్రుంచెఁగా తనదొనల్ ధట్టించి కట్టించెఁగా
తనచేతన్ పరమందు వానిశిరముల్ దండించెఁగా యిష్టహీ
తనయే శుండన కారణూత్తము గుణస్తోత్యంబు గావింప భ
ర్గుని నిర్మత్సరు భక్తవత్సలుని బేర్కొంచెల్లుఁగా యేరికిన్.

॥ బంగరుబొజ్జ పల్కుబడి పైదలి పచ్చని మేను తమ్మిపూ
సింగపుఁబీఁట తెల్లగరి చిన్నిపటాణి కడానివన్నె ముం
గొంగుల తండ్రి పాటచెళుకుం దొలుకాను పు చాలుమోము సొ
క్కులగల వేల్పు మాకుఁ దనకుంగల యేండ్లొదవించుఁ గావుతన్.

॥ ఒండురదంబు పోవిడిచి యుక్కునఁ జక్కని మొక్కలీఁడనన్
రెండవకొమ్ము తొండమున నేర్పున మాటి మతంగశృంగ పే
దండనులన్ గ్రహించి తన దాసుల కీఁబరికించి హాస్తిప
క్రిందయి మాయబోయవారకుం గొడుకై తగు వేల్పుఁ గొల్చెదన్.

॥ కాయలా యాచన్నుదోయి జోడని పాదములపై చెనా పీణ చెలియనిల్ప
నిరుగరంబుల మొక్కి యెత్తిమీటినమీఁదఁ జేవ్రేయ సన్నుతుల్ చేసెననఁగ
వల్లకి పల్కుల్లసిల్ల నిర్వుర మొక్కఁడై యున్న జోడెవ్వరన్న జాడ
తాగాత్రలాలనా భోగంబుగావింపఁ దానమానంబుల తేనెగురియ
డాలునకు డాలు చెల్లుగాఁ జాలుకంపితమునఁ గంపితమయ్యె విధాతృశిరము
రాగమున రాగమబ్బెఁగా స్రష్టకనఁగ। వీణవాయించు కల్యాణి వాణిఁగొల్తు.

మాసఖులు వ్యాసనాకుజ। భాస శ్రీహర్ష బాణ భారవి కాళి
దాస భవభూతిమాఘ మ।హా సంస్కృతకవి కవిత్రయాంధ్రీకవుల్.

। ప్రబలమతిన్ నుతింతుఁ బ్రతిభాకృతిభాషిత భారతీశులన్
గబళిత సర్వదర్శనులఁ గావ్యచమత్కృతి కాళిదాసులన్

నిబిడతపోంచలానులఁ దృణీకృతపాపులఁ గాకమాని గా
మ బుధవిభుఁ బ్రబోధసుధి మత్ప్రపితామహునిఁ బితామహున్.
క॥ కుకవి రచిత కవితసకలము। సుకరంబనచును బుధులు శోధించవిచ్చె
ముకురము గన్నట్టు ప్రకటకటా। మొకమున కురూపము సురూపము నెన్నకటే.
వ॥ అని యిష్టదేవతానమస్కృతియును శిష్టకవి సమస్కృతియు దుష్టకవి నిరాకృతియుఁ
గావించి పాంచాలీపరిణయ ప్రబంధ నిబంధనంబునకు సమకట్టియున్న సమయం
బున.
చ॥ తలగటిగా నమర్చుకొని దక్షిణపాణిని జానువంటఁగా
నలవడఁజాపుకొన్న పెఱహస్తముచే నితఁడింత నాఁడె నన్
బలువిడిఁ బాడసేర్చెనని పాదములొత్తు రమాత్మమల్ వినన్
దలకడఁబాటు మెచ్చుచును నారదుఁడెల్పెడు వేల్పుపొల్పుగన్.
మ॥ కలలోనంగరుణించి నన్నుఁబలికెం గర్వేత్మ కోదండహ
స్తలతాకృష్ట ధనుఃప్రకాండ విగళద్ధారాళ సాందామృతో
జ్జ్వలమాధుర్య నిదానచూడుఁడుత నాంచారూ రదాచ్ఛాదవాం
చలవిచ్ఛేదన సాధుసీధు సముదంచద్దంత వాగ్వైఖరిన్.
క॥ పాంచాలీపరిణయకవి। పంచాస్య భవత్ప్రబంధపద సంబంధ
ప్రాంచనము సుహృత్కవి రాట్కాంచనము సహృద్విరేఫ కాంచనవాసుమ
గీ॥ అల్లసానివాని యల్లికబిగిసొంపు। ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహాడపుసు। గాకమాని రాయ నీకె కలవు.
క॥ అంచితమతి కృతిపీఠాన। రించినకృతి ద్రౌపదీపరిణయము మాక
ర్ణించుము తెనుంగుఁగవిత పిరించివిభువిఁ గాకమాని శ్రీమూర్తికవీ.
శా॥ ఆసేనన్ మేల్కాంచి విరించన జనకఘునాత్త కనక సంపాతవిలో
చన శంపాసంపాత। స్వనుకంపా కంపితాత్మ సంతాపుఁడనై.
ఉ॥ దొంగిలి యర్ధరాత్రమున దొండరడిప్పాడియాలువారకై
బంగరుగిన్నెఁదెచ్చిన కృపానిధి యంత్యజు దాసరిన్ స్వకీ
యాంగముఁజేర్చు రంగపతి యంగజుతండ్రి మదీయకావ్య సా
రంగ విలోచనామణికిఁ బ్రాణవిభుండఁట భాగ్యమెట్టిదో.
క॥ అర్కకులభాతి సపరసు। గర్భిత సందర్భలహరిఁ గరఁగని భూభృ
న్నిర్భాగ్యుల కేత్తురె వైదర్భి నిర్భీక ఘటిక దర్పితకవితల్.
వ॥ అని యుద్యోగించు యద్దేవతాపురుషునకుఁ గావుకంబై ధరాపురంధ్రికి నూ

ప్రథమాశ్వాసము.

శ్రీ [illegible] సుస్థిరంబునఁ గొల్వైరయై యపరిమితఘనపురంబైన శ్రీరం[illegible] [illegible]క్షేత్రంబైన.

[illegible]జాత దేవపూజాగృహంబు భూయు సహ్యాద్రిభవా [illegible] [illegible] [illegible]కీలు [illegible] మునివాహ [illegible] మోక్ష [illegible] [illegible] నియక్త [illegible] ధి సప్తసాలంబు చంద్రపుష్కరిణీ [illegible] జన్మసదము [illegible] బి భూధర [illegible] రాశి కాశీవసత్య భాగ్య [illegible] [illegible] తొత్వ [illegible] సోత్కంఠ [illegible]। [illegible] కలక [illegible] మై [illegible] మునకు మొత్తపు విడాయముంగిటి మొదటి వెల్పు। గొంగ దార [illegible] [illegible]లకు [illegible] ముఖరు.

లయ గ్రాహి.

అంగము త్రివేదికి మృదంగము కళానటికి సింగము మహాఘాకరి [illegible] [illegible] శృంగము శుభాద్రికిఁ దరంగము యశోబ్ధికిఁ బతంగము ప్రకల్మిష [illegible] [illegible] [illegible] సఖాశ్రితికి భృంగము వసావనికిభంగము రిపుద్విపతురంగముల [illegible] రంగము విభూతికి మతంగము గజాళికిశతాంగము మురారికి స[illegible]గము దలంపఁగ.

శా॥ రంగిఁ బారల్ కవేరజ మురింగి సిరంగసేవ చేసి యా
పాంగలి [illegible] విష్ణుపుష్కరిణీజలమాని మానితో
త్తుంగ తరూత్త మోపవనియాటి సిరంగములోన నున్నవాఁ
డుంగను నాయుటం[illegible] టకటాంకుపురంబులు కాపురంబులే.

క॥ ఆరంగమునకు నధిపతి। సారంగము రంగశాయి సారంగమదా
శ్రీరంగస్థిటలాంగుఁడు। దోరంగద రుఘురుఘు [illegible]కృతుల సిరులొసగున్.

సీ॥ శేషాచలాధీశ భీషణ నిశ్వాస మాతరిశ్వగ్లాని మాపుకొనఁగ
నాహోబిలాహార్య కాహూకర [illegible] సంభవోద్గత శిఖాగ్రమున [illegible]
సింహాద్రి దైతేయ సంహారసమయోద్ధ దృష్టిదంష్ట్రాగ్నుల స్పష్టి [illegible]
శ్రీశైలాద్రి ప్రశస్త [illegible] జాతాపఘన ఘనస్వ [illegible]
సుభయసహ్యాద్రిభవామధ్యమోర్వి చేరి। గాఢ్పపలిదిండి [illegible] [illegible]
మన్వహించిన శ్రీరంగభర్తకర్త। చల్లఁగాఁ జూచుఁ జెల్లదె యెల్ల [illegible].

సీ॥ అప్పనిద్దిరవాని యటులు వేసినదాఁక బొమ్మలాటలుగన్న భోగి [illegible]
మధుమాసగమన తామ్యస్నానమునిసూడ్కి వాసిగా నాఁ[illegible]
స్వపమాసు హృద్విశాస్త్రోక్త విధమునఁ [illegible]
బహుకాలకృత శిరో భృంగసంగతుభంగి బహు [illegible]

సుభయసహ్యాత్మజామధ్యమొదవెదంచు। నిసురవాసముదాశేజాతన్ దెసఫ్రము।
ఫూర్ణకరుణామృతముచల్లు భోగభోగ। భాగవినాద్రి తు శ్రీరంగనగరదంతు.

మ॥ కటిచక్రంబు గళంబుకంబువు ధనుఃకాండంబు భూవల్లిగా
తటి రోమాళిశరంబు ఖడ్గము భుజాద్వంద్వంబు దండంబు లె
వ్సటికిన్ బ్రోవఁగ పందబృందముల నేర్పాటొప్పఁగాఁ జేయు మం
గటి రంగన్నిధి రంగభర్త నితరుల్ కీర్తింపఁగా నేర్తురే.

ఉ॥ ఎన్నఁడు సహ్యభూభవన మించుక గాంచుట తానమాడు టె
కెన్నఁడు సప్తసాలగమ నేప్సితమెన్నఁడు గారుడధ్వజ
ప్రోన్నతిఁ జూచి యద్దపడఁబోవుట యెన్నఁడు పన్నగేంద్ర శా
యి న్నినువేఁడుటెన్నఁడొకొ యిందిరమందిరు రంగమందిరున్.

ఉ॥ ఉండిన శేషశైలమున నుండుట చక్కన కాకయున్న వే
దండ నగప్రకాండపతి దండనయుండుట లెస్స యట్లుగా
కుండినఁ గుండలీంద్ర శయనా పరిశాయి నినున్ భజించి నీ
యండన యుండుటల్ సుఖములండ్రు రమావిభు రంగవల్లభున్.

సీ॥ రావణకుంభకర్ణ ద్విపేంద్రములకు సింగంపువేయి మారంగశాయి
లెంకలపంకాంధ మింకింపఁదగు పొంకపుం గన్నుదోయి మారంగశాయి
కన్నబిడ్డలతేవఁ గాందిశీకులఁ బ్రోవ బంగారుతాయి మారంగశాయి
వడవడిపిల్ల గీర్లడియనికిడ నాథునింగూడు రేయి మారంగశాయి
నింగితజ్ఞులహాయి మారంగశాయి। మంగయబలూఁతచేయి మారంగశాయి
యంగదభృతానుయాయి మారంగశాయి। భృంగసంకాశకాయి మారంగశాయి.

సీ॥ పాఁపపూపాన్పుపైఁ బవళింతగన్నవాఁ డడియని ప్రోల్లొంగంబయినవాఁడు
తలగడసొంపుగా వలచేయిడినవాఁడు తొడఁజాచు నెడమకేల్కడిమివాఁడు
పుడమిలచ్చియొనొత్తు నడుగుఁదమ్ములవాఁడు పడమటితలయంపిఁ బరగువాఁడు
చేజేతపసిపాట చెవిసోఁకవినువాఁడు తాతపొక్కిటిచక్కిఁ దనరువాఁడు
మేటిగుడికోట లేడింటమెలఁగువాఁడు। గాడ్పుకడలికవాఁకయగడ్తవాఁడు
తొంటికబ్బంపు మొదటిపల్కింటివాఁడు। కలఁకగడకొత్తు మాపాలఁగల్గినాఁడు

క॥ ఏతాదృగ్ధృతికంబుధి। జాతాదృక్పంకజాత శాతద్యుతికిన్
వాతాహతజాతాంబు। వ్రాతస్రోతస్వినీ నివాసస్థితికిన్.

క॥ పంకజగేహాగృహికిన్। గుంకుమ సంకుమదపంక ఘుమఘుమిత హిమాం
శాంకసుపరిమళిత విమా। నాంక బహిర్మహిత మంటపాంగణమహికిన్.

శ్రీవత్సవక్షసా! భ్యసనామిత కేసలరసన పర్యంకునకున్
సనాత్కృసనత్యసనా! ధ్యసనకృత స్థైర్యసూర్య పర్యంకునకున్.
సంసారసారసా! హ సారవమే ఘునకు ఘృణామోఘునకున్
సాసురహింసా భర! శంసాభరణంకు భక్తజన శరణునకున్.
కాస్తుభమణి ఘృణిఘుసృణ పాయస్తోమీకృత భుజాంతరాంతస్సూతికిన్
నిస్తుల తులసీభృంతికిన్! గస్తూరీరంగపతికిం గమనాకృతికిన్.
అర్పితంబుగా నాయొనర్పంబూనిన పాంచాలీపరిణయంబునకుం గథాక్రమం
బెట్టిదనిన.
అయాజ్ఞసేనకవయా! జాయాంతశ్శ్యేణకథలు జనమేజయ భూ
నాయకుండడిగిన వైశంపాయనుం డిట్లనియె సరసభాషా ప్రౌఢిన్.
పాంచాలదేశమున రాజించు గాంపిల్యపురము నిజసౌధశిఖా
కాంచనఘట ఘట్టనగళి! తాంచితరవి నేమి నిశ్చయదవ్రపంచై.
పాంచాలరాజధానీ! పంచజనుల్ ధీప్రపంచ పంచేషుగురూ
దంచితమంచిక లాహవ! పంచము ఖుల్ భూమివిభవ పంచాస్యులహో.
అచటిప్రాజ్ఞుల కమర్త్యాచార్యుం డజ్ఞాతఘణితి పత్రికవ్రాసి పంపి తెలియు
అచటి రాజనివాస మస్త్రీసరాశ్యాస భాగ్యంబునకుం గాచు భార్గవుండు
అచటి కోమటుల యశోధ్యత్యుం డవసరంబై యప్పపదియై సులభుగం బంపు
అచటిరెడ్డికోమాళ్ళనల సాలాయామ ధపాణి నాంగునకడుగు ధాన్యంబుకొంత
అచటి యొకపాటిదొర మదహాస్తులకును! నెత్తుగున్నలు దిక్కులమత్తకరులు
అచటిలేరాచలాయంపు టలంతి తేజి! కింత రెండవతరబడి యింద్రహయము.
కొండలుప్రక్కలించుకొని కుండలవంచిన జాడ జాటంగా
నుండుమదప్రకాండము పయోనిధిదాంటి విరోధిందత్పయః
కాండము తొండముంగొని తగన్నెగం జిమ్ముచు బైటపైచు నే
దండములుండుం గొండలవిధంబున నెప్పుడు నప్పురంబునన్.
కటకక్షోణి తురంగసంఘములకున్ గంజా ప్రతేజీల కు
త్కటవాదం బాదవంగమీకునడ మీకా నిబ్బరంపంగ మె
న్నటికిన్ వేరని పోరుదీర్ప నడుమందామూండి యింద్రాశ్వముల్
నటనల్ సేరిచెంగానిచోం గను లెటుల్ ధారాధరత్వోన్నతుల్.
చూడంజూడ నాయూరముల్ గులుకు రాజుల్ రాజమార్గంబులం
గూడంగూడ విరాళిం దేల్చిన లతాంగుల్ తల్లతాంగుల్ కడుం

బాడఁబాడ మనంబులందగిన సమ్యగ్గాయనగ్రామణుల్
వాడన్వాడ గణింపనొప్పుదురు తేవల్ గుప్పు నాపోరెలునన్.

శా॥ కాంపిల్యప్రమదామణుల్ మణిశిలాకారూపరేఖాకళల్
శంపావల్లి మతల్లి కాతను శిరీషల్ పూర్ణిమాసక్త న
క్తంపాకంప పరంపరాద వదనల్ తారుణ్య నైపుణ్య సూ
ర్యంపశ్యద్ధృతమధ్యకార్శ్య లఖిలశ్యామాభిరామాకృతుల్.

క॥ అమ్మేటికోట పట్టుం। గొమ్మయగుం బాటవునకుఁ గొమ్మలపై తేఁ
గొమ్మలజేజేమ్రాఁకుల। కొమ్మలకొనసున్న విరులకోఁతలె గుబుతుల్.

క॥ అప్రోలు చెప్పనొప్పగు। నప్రోలూఖలఖలారి వరధాన్యహతి
క్షిప్రకర ముసలవిసరా। బ్జప్రద్యోతన కులాధిపప్రకరంబై.

చ॥ ద్రుపదుఁడు రాజు తత్పురికిఁ డుంవిలధృత్య ధరీకృతామర
ద్రుపదుఁడు సప్రమదర్మద విరోధిశిరోధి మణీఘృణిస్ఫుర
ద్విపదుఁడు చక్రవాళ పరివేష్టిత భూభువనార్థి సైంధవ
ద్విపదుఁడు శాశ్వతాత్మ శమధిద్విపదుండు నృపాలమాత్రుఁడే.

క॥ ద్రోణాచార్యుల సమర। క్షోణిని నిర్జించునట్టి సుతు వాసవభూ
పాణిగ్రహణార్హం గ। ల్యాణిఁ దనూజాతఁ గాంతునని యతఁడంతన్.

శా॥ గంగాతీరము చేరి యాద్రుపదభూకాంతుండు కాంతారవా
సుం గళ్యాణ గుణాఘృణాంబునిధి యాజుం గోరి యాచార్య వ
ర్యుం గావించి సమస్తసంయములు పేర్కోఁ బుత్రకామేష్టి చే
యంగా సాంగసమాహుతి గ్రహిళమౌ నాహోమకుండంబునన్.

శా॥ జ్వాలాభీల విశాలదేహుఁడు మహాచాపాసి భాస్వత్కిరీ
టాలంకారుఁడు వర్మధారుఁడు శతాంగారూఢుఁడై పుత్రుఁడ
క్కీలింబోలి జనించె వెంటనె మృగాక్షీరత్న మత్యుల్లస
ద్బాలేందూపమఫాల బాలవికసత్పద్మాస్య జన్మింపఁగన్.

క॥ ఇంచిన వేడుక నపుడుద। యించిన సుతకృష్ణ సుతుఁడు ధృష్టద్యుమ్నుం
డంచు నశరీరవాణి వి। రించిసముల్ మెచ్చ నుచ్చరించె నిజేచ్ఛన్.

గీ॥ యజ్ఞహుతవహ్ని నిసిముంచు యాజ్ఞసేని। సంజకదమబ్బు నడుచక్కిఁ జంద్రరే
చిగురు క్రొమ్మావి చేరిన చిన్నిచిలుక। నిచ్చలపుఁ గెంపుతాళిలోఁ బచ్చవోలె.

క॥ ఆక్షితిపతి యాజునకున్। దక్షిణ ధేనువుల లక్షదయ చేసి ప్రజన్
రక్షించి సుతుల నిద్దఱ। వీక్షించి ప్రమోదలహరి విహరించె రహిన్.

ప్రథమాశ్వాసము.

॥ మా॥ ఖ్యాతముగా మఖాగ్నిముఖ సంపూర్ణోదయా కోకిలా
జేక్షిణ్ణ సుధార్ణవామృత సముద్రీ నిద్ర వాగ్మించు హే
లాదైన్యాంశల సౌధవీధి ల జోలల్పాడి యాడింతు రా
లావణ్యంబు శిఖల్ వధూమణులు తొట్లంబెట్టి రాజాత్మజన్.
॥ కోకిలావై తయఃపించు కుచములించు। కోకిలావేవి మధుమత్తకోకిలాక
యాన ప్రమదవధూటీలలామ యొక్క। నాఁటఁ బెంచుకుమారుఁ బాఁడెం చె.
॥ నామకరణంబదావల్ గేయమ। జేయతఁ జేయంగ సాము చేయన్ ఖడ్గా
న్నేయన్ హయమెక్క నుపా। ధ్యాయులకడ బాల్యమున నె ద్రౌపది చెప్పెన్.
॥ ఏయుఁగ తోరమార్గణము లివ్వలికవ్వలి కద్రిదూయఁగా
జేయు ధరాస్థలిన్ సబిళి వెంటనె గాఁగ రుధిరంబులేనఁగాఁ
జేయును సుగ్గునూఁచములు చెట్టును జట్టును గొట్టి బిట్టుగా
నాయనలాయన ప్రభవుఁ డాయన యౌవనగర్వసంపదన్.
॥ చప్పన్న చెలువ వాఁగన। ముచ్చిల్కుచు నాల్గుకంబములంగూడిన మే
ల్చప్పుళ్ళను గచ్చకాయలు। నచ్చన గండ్లాను సరివయస్యా తోడన్.
॥ నూఁగుఁ బేంట్లన ముంగురుల్ ముడికిఁ గూడ। రేఁగుఁ బండ్లన బొమ్మ ...
లేఁత చనులాఁ డవు పోఁడిమితోఁ గుమారి। గోఁగుఁ గామపుష్పంబున గో... యె.
॥ చొక్కపుఁ గట్టుగట్టి పిరిచుట్టుగఁ బుట్టముఁ జుట్టి చూడితా
గ్రక్కునఁ బైటవైచుఁ బ్రజగన్గొన ముంగిటికేఁగి దావిచా
ఒక్కటఁ గొంపు నాత్మపతి గొర్జునుఁ డౌననఁ బోయి శీర్షము
జక్కగ వాఁచు నిందుముఖి శైశవయౌవన సంధిసంధిన్.
॥ చొక్కపుమల్లెమొగ్గలయి చూపటుకన్ బదరీఫలంబులై
చక్కని పోకలై విరులచెండ్లయి నిద్దపునిమ్మపండులై
చక్కని బొంగరమ్ములయి జక్కవలై యుపరంజిబిందెలై
మక్కలు నెక్కి పిక్కటిలె ముద్దియకుం జనుగబ్బి గుబ్బలుల్.
॥ జిగిలోజిగి మొగమునకున్। బిగిలోబిగి చన్నుఁగవకుఁ జేపడికన్నులోఁ
దగుపేదతికము నడుమున। కిగురుంబోడికి వయోమహిమ సహితంబై.
ద॥ కన్నులువిప్పలై నగుమొగంబునకుం దగువన్నె దెచ్చె నున్
1. జన్నులుగొప్పలై యురముచక్కికి వన్నియ దెచ్చెఁ జన్నరుల్
వన్నియదెచ్చె సోగలయి వాటపువెన్నునకుం గటీతటం
బున్నతి గాంచి కౌనున కపూరియన వన్నియదెచ్చె నిచ్చలున్.

సీ॥ కచపాళిరుచికేళి గప్పఁగప్పినయప్పుడె పికిలి పుల్గివట్టించుకొనినదొ
జఘనభారము కొంతజయియించినప్పుడె రథమునకలఘు చక్రంబమర్చె
మందయానప్రౌఢి సందుగొన్నప్పుడె యంచతేజీఁ గట్టె నరదమునకు
గొప్పలు గుబ్బలైనప్పుడె జైత్రయాత్రకుఁ బూర్ణఘటులు లెదుర్పడియెననిమొ
నింతిబామ తీరుగనిన విల్లెక్కువెట్టె। జూపుక్రొవ్వాఁడిచేతిఁ దూఁపుదొడిగ
బంచబాణున కెటువంటిబలిమి యెంత। జయముగలిగించెఁ బాంచాలి జవ్వనంబు
ఉ॥ సింగము లెన్ని పుణ్యములు చేసెనొ యేమితపంబు గాంచెనో
భృంగములుం గురంగములు నేసుకృతంబొనరించెనో నదీ
భంగములున్ భుజంగములు బాపురె ద్రౌపదియంగముల్ బలెన్
సంగతిగన్న వంకఁగడ చాలఁబ్రసిద్ధములయ్యె నిద్ధరన్.
శా॥ కాంపిల్యంబున కెంతకీర్తిగలిగెన్ గాండీవి కెంతబ్బె సై
రింపప్రస్తుత బాహుతేజమల కీలిజ్వాల కెంతయ్యె ని
ష్కంపప్రాభవ మెంతవార్తఁ దగెఁ బాంచాలోర్వి కెంతర్హతన్
సంపాదించెను యజ్ఞసేనుఁడిలఁ బాంచాలీ విలాసంబులన్.
క॥ ఈరీతి వయసువచ్చిన। నారీతిలకంబు శుభమునకుఁ గౌంతేయుల్
రారే వత్తురు దామసి। రారే రాయఁడు స్వయంవరము చాటించెన్.
ఉ॥ చాటినవార్త దిక్కులఁ బ్రసంగవినంబడినం గళింగ క
ర్ణాటకలాట భోట కరహాట వరాట వసుంధరాధి రా
డ్ఘాటము హాటకప్రకట శాటికిరీట వినూత్నరత్నముల్
పాటిలఁ దాల్చి రాఁదొడఁగెఁ బాటలగంధి వరించు నీటులన్.
సీ॥ కటకంబుచేరి కీకటభర్తపని చెక్కడపుఁ జొక్కటపు మకుటంబు దాల్చె
మకుటంబుగాదని మగధనాథుఁడు ధగద్ధగలీను కుళ్ళాయి తగధరించెఁ
గుళ్ళాయిగాదని కొనచుంగుపిడుపుతో ధహళాధిపతి చుట్టెఁ దగడిపాగ
పాగగాదనుచు లంపాకపాలుఁడు గట్టెఁ జెంగావి సరిగంచుజిగిరుమాలు
మటిరుమాలువుగాదని మత్స్యనేత। చెంపసిగఁ గెంపుతాయెతు చేరఁజేర్చె
గొరసిగమానినెరి సేసకొప్పుఁ బెట్టె। ముగిలిరేకులు ముడిచెఁ గాంభోజవిభుఁడు.
సీ॥ భోటభూభుజుఁ గాంచి లాటభర్త లలాటపట్టిఁ గప్రపుఁజుక్క బొట్టుపెట్టెఁ
జుక్కబొట్టుండంబు చూచి కాదని త్రోచి రేఖమిఱి విభూతిరేఖ దీర్చె
భూతియేతిరంచుఁ బోనిచ్చి పన్నీట నామంబు పదనిచ్చి నాభిఁ దీర్చె
నాభినామము పుచ్చి శోభిల్లు మృగనాభి కలికపోలిక తిలకంబు దిద్దె
నీటు మీటాయెఁ బాంచాలి నినువరించు। నంచు రాకొట్టు డట్టు మోమట్టె చూచి
యట్టులైనను భట్టు నాకట్టువర్గ। మిక్కడనె యిత్తు ననుచు నీ కెక్కనిలిగె.

శా॥ ముష్టిగ్రాహ్య ఒమహోపవీతకము దోర్మూలా చ్ఛపచోటికం
బ్రస్తాఘ్యాయ సమస్తపుస్తక వృతవ్యాసమ్ము రుష్ణానిమ
త్కృష్టాగ్రాంశుక నాగవల్లి తురగస్థపాత్రింజలి స్వస్తియా
శీష్ట్రగ్రామ్య సుధీజనమ్ము చనుదెంచెం దత్పురీవీధికిన్.

సీ॥ ఇప్పుడే తెంచితిరే లెస్సలా మీపురాణంబు వింద రారా చవారు
రామవథానికి క్షేమమా సామమాద్యంతముల్ మావద్ద నభ్యసించె
మా పుష్పుడే వారిమాధ్వరి పిన్ననాడ మునుచెప్పితిమి కాండత్రయంబు
సోమయాజుల కంటిమే హరిన్ మనజనార్దను సూత్రపాఠ మెండాఁకవచ్చె
నారసింహయవేరిటి నడిమివాని। వడుగుచేసితిరో లేదొ పడుచుపెండ్లి
యింటిపేకద యనుకొండ్రు వీధిఁజేరి। యుత్సవముఁ జూడవచ్చిన యూళ్ళద్విజులు.

సీ॥ దట్టంబుగ నిటలపట్టిఁ బట్టియలుగాఁబెట్టిన తిరుమణుల్ పేటులెగయ
గట్టిగాఁగఁబ్రపన్న కట్టుగాఁగట్టిన శీర్షంపుఁదిరుముడి చేలలెగయ
మడకతోఁబట్టు పచ్చడపుఁ గప్పులలోన జగ తిరుమణిపొడల్ సందడింప
నేకచంకఁ దిరిపగూడొక బుజంబునఁ దివాసానిన ముదిపిళ్ళ డంటినడువ
నళఘుసింగరి యుప్పళియప్పయాళు। వారుభట్టరు పాటరు వడఘునంబి
యప్పగారాదిగాఁగల యఖిలదేశ।వాసులాచార్యపురుషులు వచ్చిరచట.

క॥ పుడమిన్మోకారించిన। వడితోఁ జేయూఁది శ్రీనివాసయగారే
యడియేనని యొండొరులుం। బడి రయగాం డ్రసలు పెంటపట్టిన కచటన్.

ఉ॥ చేదలిరద్దముల్ గొనలఁజేరిన వెండికడెంబులున్ మెడల్
పాదములున్ నొసల్ పసపుపట్టెలు వీనుల లక్కయాకులున్
బాదుకొనంగఁ బుట్టములు భాసిలఁబ్రోల్గుడువంగ నేర్పరుల్
వైదికజాతి ముత్తయిదువల్ చనుదెంచిరి ప్రోలుచేరఁగన్.

ఉ॥ జెట్టియు బక్కగొల్లయును జేటికలిద్దఱు బంట్లు నెత్తిపైఁ
బెట్టిన బోనపుట్టికయుఁ బెంచినదాదియు మైలసంతఁగొ
న్నట్టిహయంబుపై యరుసునప్పల బాపనవెచ్చగాఁడు రాఁ
జుట్టపు రాచపల్లకులు చూడఁగవచ్చె నృపాలువీటికిన్.

చ॥ పసపిరుపూఁత మోమిరచ పట్టుపటంగఱు చీరగట్టి తాఁ
గసిబిసి యమ్మకమ్మనకుఁ గానివిజాళ్ళ నమల్పొలంతితో
నసిమి బుజంబుపై నిసుపునాని కటీతటిఁ గూనలమ్మకో
కెసఁగిన కట్టుగట్టి యొకయింతి నడంగని రూరఁ గోమటుల్,

ఉ॥ ఎద్దులఁజూచి మెచ్చుటల నిద్దఱుముగ్గురు నవ్వులాడుచో
గ్రుద్దుల గుంటుపోక కొలకుల్ బసవయ్యల జొన్నదుక్కిలో
నుద్దులనుద్దపుం బరువుఁజూపుటలం బెడమూటచల్దులన్
గద్దఱికోడెరెడ్లు నడగాంచిరి గంజిమడుంగు రింగులన్.

ఉ॥ కట్టిన పెద్దపుట్టములు కమ్మలతోఁబడి కేల్ గళంబులం
గట్టిన పైఁడిపాదములు గన్నడభర్తల నింటివద్దనే
పెట్టి తనూజుఁడల్లుఁడును బెద్దఱికంబున కంటివెంటరా
దిట్టలు రెడ్డిసాను లరుదెంచిరి పుక్కిటి వీడియంబులన్.

ఉ॥ నట్టువముట్టుకాండ్రు కెలనంబొరికుండలు పువ్వుదండలన్
బట్టిన బూదిగిన్నియలు పళ్యెరముల్ పయిగంటమగ్గపుం
బట్టురుమాలమట్టు శివబాపనతండము దండఁ గోఁడెకాం
డ్రట్టునిటుల్ బరాబరుల నగ్రమునం దతికారులేగఁగన్.

శా॥ వీక్షానద్ధ విశుద్ధయాన మసకృద్వ్రీడ చేటీసుతాం
నక్షుణ్ణాత్మకరంబు పశ్చిమచర స్వస్వర్ణ సంధాయకా
ధ్యక్షానీత భటార్భకంబు జననీతాలక్రియం బర్థి
వన్నిక్షేపంబు దిగంతదేవగృహ మాణిక్యంబు చేరెంబురిన్.

శా॥ లంకారాజ్య ధురంధరాభిముఖ లీలాభాష్య కృద్భవ్య ప
ర్యంకాభోగశయా శయార్పిత గదాహంకార నిర్భిన్న ని
శ్శంకాతంక విశంకటాసుర శిరస్సంయుక్త ముక్తామణీ
పంకానద్ధ కిరీటపాటన పటుత్వాశాయుధా శాంబరా.

క॥ విటఙ్కాంఖాణ ఘృణీ ప్రావృటాకాల పయోదరచిత వేణువినో
చూటుకాడుత నాచమాముఖ। నిటాకాముక సకలసుకవినికర

పంచచామరము॥ మరుద్వృతా సుధాప్రవాహ మధ్యహృద్య మంది
మరుద్వృథా విరోధకృద్వి మర్దనాసికుర్దనా
గరుద్రుధాతుకార్థ బద్ధగంధ వాహనా
గురుద్రుధార్మికా ప్తగుప్త గోత్రజైత్రకీర్తికా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్రభజన ముద్రకవి పట్టభద్ర కాద్రవేయ
సరస సారస్వతలహరీపరిపాక కాకమానిప్రబోధ బుధక
రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయ మూర్తి నామ
పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వా

పాంచాలీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

శ్రీరంగధామపోషిత। సారంగలలామ చక్రశంఖశ్రేణిఖ
ర్గోరంగసీమకమలా। నారంగఫలామలస్తనన్యస్తకరా.

అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

గాంధారీతనయాగ్రణీరచిత లాక్షాగేహ భూహవ్యవా
హ్నిర్గంజికకై యేకచక్రపురి భిక్షాదీక్ష సంసార దు
ర్వ్యంధుందాటి ధరాసురాకృతులతో శ్రీసత్యవత్యాత్మజా
జ్ఞం ధర్మానిలశక్రభూముఖులు పాంచాలోత్సవోత్సాహులై.

క॥ అలఁతియరంగుముంజవికె యావపుబూడిద పూఁతకోఁత పెం
కెటకు గురంపునిండు ఘటికాక్రయధాన్యపుఁ గువ్వలాసనం
బులు గొఱెతోళ్ళు జాగిలపు ముంగిలిచట్టులు చట్టిమూఁతలుం
గలుగు కులాలగేహము ప్రఘాణము చేరిరి పాండునందనుల్.

క॥ అట్టియిలు కాఁపుఁ బాడగని। నెట్టీ యీపూఁటకిట వసించెదమిన్నా
పట్టని యచ్చటఁగుంతిని। బెట్టి నృపులు చనిరి ధరణి భృన్నగరిపురికిన్.

వ॥ చనిచని పలుచని రాచనిలయంబులు దెలుపని వెలిపాళెంబులు గడచి [illegible]
ఒడంచిన జడ చిత్రవర్ణ పర్ణతూర్ణ రతగపతగక్షత గాత్ర శతపత్ర [illegible]
తా కలితాభినవ సౌరభ సౌభాగ్య నభస్వద్విభవ పరాభవ విధావిత [illegible]
ధారంబగు పరిఘాపారవారంబు విడిచి యరాబులోనడిచి ధరాసుర [illegible]
జంబు వెంబడింబడి యంబడరిన యంగడియంగడిం గనుపింపించి [illegible]
చరణపట్టాంబర డంబర నూతన కేతన చామరస్తోమ రమణీయ [illegible]
జపాకిసలయప్రసూన నానావితాన కాయమాన వితానంబు [illegible]
కాశ రహితప్రవేశ కురుకుకురుకాశ కరూశ కోసలాది దేశాధీశ [illegible]
స్కంధావారంబులు చేరి తదీయ భూరిభేరీ శంఖపణవ కంఖాళాది [illegible]
విశృంఖల ఘోషణాశేషమానుష కోలాహలంబులచేత నూతన [illegible]
భంగి వెయ్యారులునై యేరులు దెంచుకొన్న తెఱంగున స [illegible]
బుల చందంబున ఘూర్ణిల్లుచున్న ప్రజం గాంచి యన్యోన్య [illegible]
ప్రణామోపగూహనంబును బరస్పరబంధువృత్తాంత ప్రశ్న [illegible]

పరిణయపత్రికాపఠన కంపితోత్తమాంగంబును గగనయంత్ర విలోకన నిటలతటఘటిత ప్రసృతిపాణియు నిజసహచర సుహృద్వియోగ ముహుర్ముహు ర్వ్యాహృతలాహ్య పాదాంగుష్ఠ దీర్ఘోత్క్షిప్త దాశావలోకియు శ్రవణరాహిత్య హస్తమస్తాభినయ వార్త ప్రవర్తకంబును ద్రౌపదీ కృశోదరీ దర్శన వసంతసమయా వ్యథారథాంగాస్త్రా లోకనా కులంబును పాంచాలీ సమాగమన కాలక్షేప నిజనివేశ పౌనఃపున్యగమనా గమన కేవల వలమానమానసంబును నైన మానవసంఘంబునడమం జొచ్చి సమీహిత సమీప సమీచీన చీనాంశుకాంచల సంస్పృష్టిమాత్ర సంతుష్టచిత్తులను వృత్తవక్షో రుహాముఖ క్షణదాధ్యక్ష వీక్షణ క్షణక్షత క్షణక్షణ క్షుత్పిపాసాక్లేశులను నిర్దయ సమ్మర్ద మధ్యమిథ్యామధ్య హాస తుచ్ఛలటాకులస్థల కులవిమర్శి దూరదర్శి విపశ్చి ద్విటులను ననేకహాయనంబుల కగపడి యొండొరులం గొంగులాడిసి వ్యవసాయ వ్యవహార ఋణవ్యాజంబుల కెమరుపలుకులం గొట్టులాడు నాగ్రహారిక గ్రామ ణులను గాలుమెట్టుటకుం గేలుదట్టుటకుం జీరచించుటకుం గేరడించుటకు నిష్టం కించి ముష్టాముష్టిం గచాకచిం గలహించువారల వహించుకొని చేపట్టకుం బూన జానపదులును బదుగురైదుగు రత్తఱి నుద్ధులై పిడిగ్రుద్దులాడఁటకుఁ గాలుద్రవ్వు నితరేతర త్రుటితోపవీత జానుతలాంగుళీ పంచకసంచర మష్టపరిభ్రష్ట పరిణయా ష్టాదశవత్సర మత్సరభూవియచ్చర వత్ససముచ్చయంబులనుజూచి నగుచు సవ్య సాచిముఖులు కృతహోమధూమ ప్రకాశంబు వినిర్మితయంత్ర మత్స్యంబు గంధా క్షతమాల్య సమర్చిత పంచకాండ ప్రకాండ కోదండ దండంబు చతుస్సీమా పరి వృత కుసుమవాసనాలంకృత సర్వసర్వంసహాధిప విరచిత సమంచన్మంచ సంచ యంబు పాంచాలగోత్రాకళత్ర వేత్రధారాదూర నివారిత మనుజవ్రజంబు మహా రాష్ట్రభటభుజాలంబి చర్మభస్త్రికా శస్త్రపన్నీర ధూతధూళిపాళిభరంబు క్రమ సామ్రాణిధూప ఘుమఘుమాయమానంబగు రంగప్రదేశంబు ప్రవేశించి రంత.

తే॥ ముక్కఱఁ బెట్టి గట్టి హురుముంజి చౌకారపు ముత్తియంబు చే
ర్చుక్క యమర్చి చెక్కులను జౌక్కపుపంజుల కమ్మలుంచి య
వ్వక్కన మీఱుమేలు కడియమ్ములు గొమ్మని ద్రేలిపచ్చరా
చెక్కడపుంగరంబు దయచేసి తనూభవఁదల్లి వంపినన్.

గీ॥ తెఱవకై దండయంది యందియలు మ్రోయఁ గంకణకరాబ్జహతిఁ గాంచి గల్లుమనఁగఁ
గచభరకుచావలగ్నముల్ కంపమొందఁ గంబుకంధర యంతఃపురంబు వెడలి.

సీ॥ పాదమొక్కటి పట్టుపరపుపైఁ బవళింప పెట్టికపై యంఘ్రి మెలఁతయొత్త
నవటుపై నెఱుగూఁత హస్తతలంబొప్పఁ గడమకేల్ విరిబంతిఁ గొఁరిలింప

మేకకపోలముసఖి సూక్తికేఁబనియాన నొకచెంప మకరిక కొడఁబడంగ
దామూడ్కి నుకురతటంబు పైనటియింప వలచూపు చేమోడ్పు చెలువఁబిలువ
నటిమెసొవడి కొక్కెంతపడమరంట। చక్కచిక్కొమ్మతుదపనుల్ నిక్కుచొక్క
టంపు టేకాంతసౌధంబు టాకులోన। యువతి పాంచాలి కొలువున్నయవసరమున.

ఉ|| గల్లతటంబునం జెమటగ్రమ్మ హుటాహుటి బోటివచ్చి యో
పల్లవపాణి నిన్ బిలువఁబంపిరి నన్నిటు రాజుగారనం
బల్లకియెక్కి యా దొరకొమారిత గొల్లలు సావిదల్లులున్
జిల్లరదారు లూడిగపుఁ జేడెలు చెంతల సందడింపఁగన్.

ఉ|| కట్టులుకట్టులై తనదు కట్టెదుటన్ జయవెట్టి పాటనల్
పెట్టెడుసొమ్ము పెట్ట దొరబిడ్డయి పుట్టుటకున్ ఫలంబు నెం
దిట్టి మెయారమిట్టి యొఱపిట్టి గభీరత యిట్టి రాజసం
బిట్టికుమారిఁగంటిమె మహిన్నహియంచు రహిన్నుతించఁగన్.

క|| అల్లనఁజని రంగస్థల। మల్లంతటఁ గాంచి కాంచి కాంచితఘంటా
వెల్లన్నతి కటికార్భటిల్లఁ। బల్లకిడిగి పల్లవోష్ఠి పదచారిణియై.

సీ|| జెత్తహత్తి రుమాలు బిగివెన్కఁగట్టిన హెగ్గడుల్ కైవార ముగ్గడింపఁ
గడవన్నెయడపంబు గట్టిసావడచెక్క శుకవాణి తెలనాకు చుట్టియొసఁగ
నొర్మ్మాల రుచితటిద్ద్యుతులు తోరణకట్టు రమణులిద్దఱు చామరములువీవఁ
గంకణక్వణ నిక్వణము జక్కఁజిందొక్కఁ గరటియాన యొకర్తు సురటి విసరఁ
బిక్కటిల్లిన చనుకట్టు బిత్తఱింప। కొలుయలరగ లిందుముఖు లండనొఱసిపట్టఁ
గడమ యుడిగంపుఁబడఁతుకల్ కదియ నరుగు। దెంచెఁ బాంచాలిరంగప్రదేశమునకు.

సీ|| నెఱిపెట్టికట్టి నిండుచెంగావిపైఁ గాంచికాఘంటికల్ కళవళింపఁ
గులుకుగుబ్బచఱుంగు కొంగులోపలి హారాళి లేముత్తికంబులు లెక్కకొదవ
వెలలేనినీరు కెంపులకమ్మపంజుడాల్ తేటచెక్కులఁ బిల్లదీపులాడ
లలితసీమంతలలంతిమణిశ్రేణి వేణిశ్రోణీభర క్షోణిగునియఁ
బాణినింద్రాణి కడియంపుటాణిపాణి। ముత్తియంబులు వెన్నెలమొలకలెత్త
మట్టియలు మ్రోయ నూతనసామ్రాజ్యలక్ష్మి। రమణి రాణించె రమణీయరంగధరణి.

క|| రాజు ద్రుపదుండు రాజద్రాజన్య సమాజముల యథాస్థానములం
దేజమునసుంచి వారలఁ। బూజలు గావించె సదయపూర్ణ హృదయుఁడై.

గీ|| అప్పడొప్పులకుప్ప కకుప్పవిభులఁ। దప్పకంటఱ ప్రభులఁ గందర్ప నిభులఁ
గొప్పకన్నులకెప్పలు విప్పికనుచు। నిప్పుడూదండఁ గొనినడల్ గుప్పళించె.

క॥ గంధవహ సఖసమీపగ। గంధాక్షత పుష్పధూప కల్పిత పూజా
బంధుర ధనురస్త్రముల సు।ధాంధఃపథయంత్ర మత్స్య మటుచూపవడిన్.

శా॥ ఆవేళన్ ద్రుపదాత్మజుండు సహజాహస్తాబ్జముంబట్టి బా
హావిన్యాసమెలర్ప దిక్పతులతో నాడెన్ దొరల్ వింటిరా
యీ విల్లెక్కిడి యెవ్వఁడేని గగనప్రేక్ష్యోచ్చలల్లక్ష్యమున్
రీవిన్ బంచశరిన్ హరించినయతండే భర్త యిక్కొమ్మకున్.

శా॥ బాహాస్తంభ విజృంభమాణ బలశుంభత్కీర్తికిన్ జాపవి
ద్యాహంకార పరాక్రమక్రమణ దక్షారాతికిన్ ఖ్యాతిక్రై
యాహా నేఁడిదె కేల విల్లుగొని లక్ష్యంబేసి పాంచాలిఁగొన్
బాహాయాత్పన్నన కిట్టిచో నొడలు దాఁపంజెల్ల దొక్కింతయున్.

మ॥ అనియాసల్ గనిపించనాడి ప్రభుచర్యల్ గాంచి పాంచాలి కి
ట్లనుదిగ్దేశ మహీశకోటి భవదీయఖ్యాత కళ్యాణ ద
ర్శనవాంఛం జనుదెంచెఁ గాంచితె జరాసంధాంశు మద్భా సుయో
ధన దుశ్శాసన శల్యసాళ్వముఖ నేతల్ వీరు శాతోదరీ.

మ॥ ఇతఁడంగేశుఁ డితండు కేరళవిభుం డీరాజు చేదిక్ష్మా
పతి వీఁ డాహవదోహలాహిప మహాబాహాకలోరాసి ఖం
డిత ఖండేతర గర్వధూర్వహునుఁ డీనేపాళుఁ డారట్టక
క్షితిపాలుండు విలోకనీయుఁడు సుమీ శీతాంశుబింబాననా.

శా॥ ఏరాజుల్ సరిసాటి సోదరశతం బిర్వంకలం గొల్వఁగా
రారాజు న్మరిచీరికింగొనఁడు నీరంధ్రప్రష్ట సంపత్కళన్
రేరా జన్వయకర్తగాఁగల కులశ్రేష్ఠున్ గళాకోవిదున్
రారాజుం గనుగొంటె మానధనున్నిన్ రాకేందుబింబాననా.

శా॥ అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టట్టిట్టు గావించి దృ
క్కర్ణస్వర్ణ పదాంగద ప్రియసఖుం గద్దించి యుద్దామ సం
పూర్ణోదారత నీడుజోడుగనఁ డీభూలోకచింతామణిం
గర్ణుంగంటివె వర్ణనీయుఁ డబలా కర్ణాంత నేత్రోత్పలా.

సీ॥ కాంభోజ భూభర్తఁ గంటివా కమలాక్షి వరహయారోహ రేవంతుఁడితఁడు
కాశ్మీరమహికాంతుఁ గంటివా కంజాస్య కుంకుమపంక భోగాంకుఁడితఁడు
గాంధార ధాత్రీశుఁ గంటివా గజయాన సప్తతంత్రీవాద్య చతురుఁడితఁడు
గౌళధరాధ్యక్షుఁ గంటివా కనకాంగి సంగీతవిద్యా ప్రచండుఁడితఁడు

కుంతలాధీశుఁ గంటివా కుందరదన। వదనఘూర్ణితపూర్ణిమా వరనభేందు
మందగమనా ద్వయీయా ధూయమానచమర। వాలహేలాచల త్కచ ప్రాభుఁడితఁడు.

క॥ అహిత మహీతలధవజవ। సహితాహవ మహితబాహు జయధూర్వహునా
గ్రహగహన దవదహనుని। మహామహునిఁగంటె వీనిమహిళాదహాళుఁ [illegible]

సీ॥ అకళంకవరపంక హరిణాంక హైమాంబు గంధసారము వాఁడు సింధునృపుఁడు
స్వర్ణాభినుతశోభి మృగనాభి శాదంపు గీరునామము వాఁడు కేరళుండు
ఫణిబృందకురువింద మణికుండలయుతంపు సిగతాయెతులవాఁడు మగధరాజు
కటిబద్ధపరిశుద్ధ పటనద్ధకాంచన త్సరుకఠారము వాఁడు దహళనృపతి
మంజుహురుముంజి ముక్తానురంజిచరణ। కంజమంజీర రుచివాఁడు [illegible]
కుంజరుఁడు మంజులామోద వంజులాగ్ర। కబరికావిభ్రమము వాఁడు [illegible]

సీ॥ హిమభానుమేనల్లుఁ డితని లావణ్యంబు దలఁచిన మశకమాత్రమ్ము సుమ్ము
శతపత్రదాయాదుఁ డితని తేజంబు ముందరను ఖద్యోతమాత్రమ్ము సుమ్ము
చతురాననబ్రహ్మ యితనిపొక్కిటి తామరకుఁ బరాగాణు మాత్రమ్ము సుమ్ము
నిఖిలప్రపంచంబు నిక్కమీతనిడొక్క ప్రక్కకు మెతుకుమాత్రమ్ము సుమ్ము
మనుపఁబుట్టింపఁ ద్రుంపసమర్థుఁ డీవి।భుండు పదియారువేలాఁడు [illegible]
[illegible]కమునఁ గడముట్టకుండు మనసు। వాఁడువీఁడమ్మ యదువంశ [illegible]

సీ॥ అనిరుద్ధుఁ గంటివా యనిరుద్ధబలశాలి బాణకన్యా బహిఃప్రాణమితఁడు
బలభద్రుఁ గంటివా కలభద్రఢిమసారు రేవతీ గుణవతీ జీవమితఁడు
ప్రద్యుమ్నుఁ గంటివా ప్రద్యుమ్నకేయూరు రతికథాప్రశుతివిధా రసికుఁ [illegible]
సాంబునిఁ గంటివా కంబునిభగ్రీవు లక్షణాక్షేక్షణాపక్షమితఁడు
సాత్యకియితండు కంటివా సత్యకీర్తి। నర్తకీహస్తగళిత సంతాన సూన
మంజరీకారితానంత మండలాంత। తారకుఁడు శౌరితమ్ముఁడో [illegible]

గీ॥ అనుచుఁ దోడెచ్చరించఁ గన్గొనుచు రాఁగఁ। గనివిసివియొఱుంగని విలాస [illegible]
పొచ్చెమించుక లేని యమ్మచ్చెకంటి। యచ్చెరువునొంది మచ్చెరా[illegible]

క॥ పాంచాలీచంచన్మణి। పాంచాలీ కనదురోజపాళింజాళిం
బాంచాలీ కృతకుకురా। ట్చంచల దృక్చంచరీకచయముచరిం[illegible]

సీ॥ జడదగుల్కొను చూపు జలదాంతచంచల యలనవ్వు చూడ్కి వె[illegible]
కెమ్మోవిపై దృష్టి కెంపుతో నీలంబు కుచయుగా పాంగంబు సుధర[illegible]
మొఱుఁగారుపై వీక్ష మిహిరజాంబు చరంబు వలుదపొక్కిలి డి[illegible]
జఘనావలోకంబు జగతినాఁటినయమ్ము చరణకటాక్షంబు [illegible]

లోచనానందమొంద విరోచన ప్రభాచణా చక్రవాళా చలాచలాన్త
లీచలత్ప్రభులతను నారాచమైన। రాచకొమరిత పాంచాలి చూచునపుడు.

సీ॥ కోసలాధీశుండు మీసముల్ వడిగొల్పె నంగిచేతులఁద్రోచె నంగవిభుఁడు
జముదాళిలోఁజేయి సవరించెఁ గురురాజు శకభర్తచౌకట్లు చక్కదిద్దె
గౌళభూభుజుఁడు బాగాలకుఁ గైసాచె బంటుపైనొరిగె అంపాకనృపతి
బీరంబుతో బిజ్జుబిగిసెఁ గాశ్మీరుండు దహళుండు వూబంతి తావిగొనియె
సూరసేనుండు భుజములు చూచుకొనియెఁ। గుంతలములింతయొగదువ్వెఁ గుంతలుండు
చంచల దృగంచలములు పాంచాలిఁజేరి। యించుకించుక మీఁదవర్షించునపుడు.

మ॥ ధృతిదూలింపని పార్థివుండు మరుబారింగాసిలంబోని భూ
పతి భూషింపనిరాజు భ్రమ్సపడని భూపాలుండు చేతోగతిన్
నతిగావింపని మేదినీశుఁ డొకఁడైనన్ లేఁడు పాంచాల రా
జతనూజాతనుజాతనూతన విలాసప్రౌఢి సామాన్యమే.

గీ॥ కలజనంబుల తలఁపులో వలపుగరఁచి। కరుపుగట్టిన బొమ్మ యాకలికికొమ్మ
ముజ్జగంబులు మోహాబ్ధి మునుఁగుటెట్లు। వనితపాంచాలియనిపించుకొనుటయెట్లు.

సీ॥ తులఁదూఁగు మౌక్తికంబులతోడ దంతముల్ లలితగాత్రము కల్పలతయొసంగఁ
బాలిండ్లు వెచ్చించు భర్మకటాహముల్ ధరదయచేయు నితంబఫలము
తిలపద్మములనిచ్చెఁ దీర్ఘనముక్కుమో మంబరంబుఫలించు నసదుఁగొను
నతనాభిశోభి పున్నాగంబుగొమ్మను బృథుచామరము సమర్పించువేణి
యొంచఁదగునీవిధీవిఁ దేలించెనౌర। కాకయుండిన ఘనకీర్తిగలుగుటెటులు
పటుకిరీటంబుగల నరపతికిఁగాని। కొంచెగానికి దొరక దీకువలయాక్షి.

క॥ కడుమింటిపోల్కి విడుమీ। నడుమింతయుఁగానరాదు నఖములరేఖల్
నిడుమించు లీనుకన్నులు। నుడుమీనంబులకు నెక్కుడో హెూ చెలికిన్.

క॥ చెవులారఁ బల్కుపల్కుల్। చవులా మకరందమునకుఁ జవులాదంత
చ్ఛవులాహా కుచములకో। కవులావర్ణించువారు కవులాచెలువన్.

మ॥ చంద్రాంతఃపుర కామినీమణి విలాసంబుల్ విలోకింప మో
యింద్రాదిత్య భవావరోధమహిళా హేళాకళల్ చూడ మో
సాంద్రంపుం బసిపాపయల్లు నవలాసౌందర్యమీక్షింప మో
రుంద్రశ్రోణులు మందగామినుల లాయారుల్ సాటియే దీనికిన్.

శా॥ బయ్యారమ్ముల యిక్కయిక్కలికి నేత్రోత్ఫుల్ల విద్యుల్లతల్
వెయ్యారమ్ముల కమ్మఖింటిదొరకున్ వెచ్చించుఁ బొమ్మంచులం
బయ్యాదుందల మంచుబి బముల సంబాళించుఁ గెమ్మోవి తా
లియ్యాఁదుందలమిన్న చన్నుగవతో నీడ్దాగిరీడావళుల్.

ద్వితీయాశ్వాసము.

శా. ఉత్తుంగంబులఁడాలు మేలునగు మోముల్ముక్కు దృక్కోణమా
ధ్యుత్తాలాపములాడు చేసనలతో నిట్టార చక్కట్టు హో
యిష్టిపట్టు నడంగు మధ్యమనుచున్ మూర్ధన్యు లర్థించి రా
కృష్టస్యప్న సహోదరీమణికి నేరీసాటి నారీమణుల్.

శా॥ ఈ లావణ్యవతీశిరోమణి తనూహేలాకళావార్ధిలో
నోలాడంగలవాని భాగ్యమెసుమీ యోగ్యంబు సాధ్యేతర
శ్యోలక్ష్యం బెడలింపఁగూడనియెడన్ బ్రోద్దామసంచారి భూ
పాలింబోలి మదాళికుంతల వివాహంబౌను మంచుం దొరల్.

ఉ॥ తట్టుకున మంచెడిగ్గుదొర దట్టిబిగించఁగఁ జూచు రాజు దు
స్పటి కటింగట్టు పార్థివుఁడు ప్రజ్ఞలుపల్కుచుఁ గార్ముకమ్ము చెం
గటి కరుదెంచి కాంచి విలుకైఁ గదలింపఁగనోడి గుండియల్
తోటుకుతోటుకన్ దిగులుదొట్టిన భూభుజుఁడన్యు నయ్యెడన్.

మ॥ పటుచాపంబుఁ గదల్పుటెట్లు కదలింపంగూడుఁగా కెక్కు పె
ట్టుట యెట్టెక్కుడుఁగాక యాకసమునన్ డోలాయమానంబుగాఁ
జటులంబైన శరవ్య మేనుశరముల్ సంధించి త్రెళ్లంగ నే
యుట యెట్లంచొక కొందఱుండిరి నిరుద్యోగాత్త చిత్తంబులన్.

మ॥ జవసత్త్వస్థిర సధిబంధుఁడు జరాసంధుండు గోరంత త
క్కువగా నెక్కిడి యక్కుడక్కె పడియెం గోదండ దండాహతిన్
యవమాత్రంబు కొఱంతగా గుణము కొప్పందించి చేజాఱితా
మవలంద్రెళ్ళిరి శల్యనీల శిశుపాలాదుల్ ధనుర్ఘట్టనన్.

సీ॥ కఠినకోదండంబుఁ గాంచి దండముఁబెట్టి తిరిగిచూడకపోయె మరుని [illegible]
దీనితోఁగాడవేల పోనమ్మ రమ్మని లాటుఁడోడ్కొనిపోయె భోజ [illegible]
తమపట్టినాకని కీసమకట్టి వశపోని విలువెట్టిరసితిట్టి విరటుఁడగె
విలుముట్టనేల రోఁతలుపుట్టనేల యీ యిలమెట్టరాదని యేగెనొకఁ [illegible]
చాలుఁ బదివేలువచ్చెఁ బాంచాలిదొరకె। నట్టెకదనేఁడు [illegible]
గుట్టుతోనని తనవచ్చినట్టి తెరువె। పట్టెఘోట్టాణుఁగూడి యాట్ట [illegible].

చ॥ బలదేవాదులు యాదవుల్ పదరినం బాంచాలి కొంచెంపుసా
రలకుఁ గుండదు గూఢరూపముల గోత్రాదేవసంఘంబు [illegible]
పల నున్నారదె పాండవేయులకె లభ్యంబౌ వృథాయత్నముల్
వలదంచున్ వసుదేవసూనుఁడు వడిన్ వారించెఁ జేసన్నలన్.

క॥ నీలశిశుపాల మద్రప। పాల జరాసంధలోక బంధుతనూజుల్
చాలించి వెనుకఁదిరిగిన। వేళన్ దివిజేంద్రసుతుఁడు ద్విజసభ నెడలెన్.

క॥ వెడలి కడుఁబుడమినల్లడ। గడగడఁగంపింపఁ గదలి కదళీకాండం
బొడియు కరివోలె వలగా। నడిచి నతుల్ చేసి ధనువునకుఁ జేసాచెన్.

ఉ॥ అక్కట దిక్కుటీరసట దాహవ తేజులు రాజులెల్ల ని
ట్లెక్కడ లేకయుండ ద్విజుఁడెక్కడ కార్ముక కర్మమెక్కడ
మ్మక్క యితండు విప్రకుల మాఱడిపెట్టె నటంచుఁ గొందఱే
యుక్కును లేక యిట్టిపని కొగ్గునె యంచు చొకకొందఱాడఁగన్.

శా॥ పూర్వాభ్యస్త శరాసనుంబలెఁ గరాంభోజంబునం బట్టి వి
ల్మౌర్వీ ధూర్వహనంబు గాఁగ నవలీలన్వంచి పంచాస్త్రత
గ్గీర్వాణాస్త్ర శరవ్యమవ్యయగతిం ద్రెళ్ళంగ నేసెన్ సురల్
శర్వాణీశుఁడె యీతఁడంచు సుమవర్షంబుల్ ప్రవర్షింపఁగన్.

శా॥ వీనిం గన్నది తల్లి గాక నరుఁ డుర్విం బుట్టినం జాప వి
ద్యానైపుణ్యము లిట్టులుండవలదా యౌరా భుజాగర్వ మా
హా నిశ్శంకధృతిన్ సతేజుఁడు ద్విజుం డాభూభుజుండంచు స
చ్చానం గాంచు వియచ్చరోచ్చయము మెచ్చంజొచ్చె విప్వచ్చునిన్.

ఉ॥ ఎంతటివన్నె దెచ్చె గుఱియేసి యితండు ద్విజన్మజాతికిన్
వింతయటంచు రాజుల గణింపక తిట్టుచు గేలిగొట్టుచున్
గంతులువైచుచుం దలకుఁగట్టిన చెంగగవైచి పట్టుచున్
గొంతులు రాయఁ గోయనుచుఁ గూఁతలు వెట్టిరి గ్రామ్యభూసురుల్.

క॥ మనలో మనమిటు పొరిచూ। పున నుండిన నుంటిమేకముగ నుండినఁ గుం
ఘని యేలమెయుని భృగురా। మునిఁ దిట్టిరి శ్రోత్రియోత్తములు ముంగోపుల్

ఉ॥ ఆసమయంబునం దజహయాసమయాన యొయారిరంగ సం
వాస వసత్ప్రసన్న ముఖువాసవసంభవు సాయకాసనా
భ్యాస నవప్రభావ వృషభాసన శాసనవాసనాభరున్
బ్రాసవదామకంబు మెడపైసవరించి వరించెఁ బూజలన్.

శా॥ పాంచాలాత్మజ పాండునందను వరింపం గాంచి మమ్మెల్ల రాఁ
బంచెం బంచినవాఁడు చుట్టము బలెం బట్టిన్ సమర్పింపక
భాగించ చ్చంచలలక్ష్యమేయుమని మాయల్ పన్ని కన్నెం బ్రసా
దించె న్విప్రునకంచు నాద్రుపదుపై దిగ్రాజు లత్యుగ్రులై.

శా॥ రాజన్యాగ్రణి ముం గొట్టి పట్టణము చూఱల్వట్టి రాజ్యంబు వి
భ్రాజద్వైఖరిఁ గట్టికొన్నఁ గడ కోపంబాఱుఁ బాఱుండు దో
స్తేజశ్చేది తలోదరింగొనియె భూదేవుండనర్ఘ్యుండు ని
ర్వ్యాజుండేల తఁడుండ నిమ్మని రణవ్యాపార మేపారఁగన్.

క॥ పాంచాలరాజుఁ గదిసినఁ । జంచలపడి యతఁడు విప్రసభ మఱుఁగుచొరం
గాంచి ద్విజకోటి నిజబా । హాంచిత దండంబులెత్తి యనికిం దొడరన్.

ఉ॥ కన్పడి నవ్వుచుం బలికెఁ గాంచనగర్భ కులోద్భవాళితోఁ
జిన్నలు మీరు సాఁపుసరి శిష్యునిఁ జూడుఁడు క్రొవ్వదల్పెడన్
జిహ్వదఁ గ్రొవ్వదంగల యశేషవిరోధుల యీశిరోధులన్
జివ్వకుఁ జువ్వరించు ననుఁ జెంతలఁ గన్గొనుఁ డందఱుం డగన్.

క॥ అని కాంచి యనికిఁ గొంచక । చను దెంచిన కురుబలంబు శతమఖజుఁడు వి
ల్లొని నిలిపెం గోపాటో । ప నటత్ఫణిబృందమునకు బదనికవోలెన్.

క॥ గా డేచి మొనసి చండిమ । గండిమవిక్రమము వాఁడు గాఁడనఁగా ను
ద్దండతరువెత్తి మారుతి । దండధరుండనఁగ దండ దార్కొనునంతన్.

క॥ బలభిన్నందనునకుఁ గురు । కులతిలకున కపుడు పోరు ఘోరంబైనన్
దలవడఁకఁ బఱచెఁ బరచయ । మెలుఁగెలుఁగున్ జేసె రెడ్డియెలుఁగున టంచున్.

శా॥ తాలోత్తాల ధనుర్ధరుఁడు నరుడం డంతం జెంత నేతెంచు దో
స్సాలాంకుండు మరుత్తనూభవుఁడు లక్ష్యం జేసెనం బోవ న
ప్పాలాశాంగుఁడు ధర్మజుండు కవలప్పార్ద్వానుగుల్ సుమ్మనం
దాలధ్వంసకు శీతలోక్తికలరెం దాలధ్వజుం డయ్యెడన్.

క॥ త్రిజగన్నుత బలమాద్య । ద్భుజునకు దుశ్శాసనునకు ద్రుపదసుతునకున్
విజయునకుఁ గర్ణునకు వా । యుజునకు శల్యునకు ద్వంద్వయుద్ధంబయ్యెన్.

మహాస్రగ్ధర॥ నరుదాఁకెం గర్ణుఁడంతం దరణితనయునిం దాఁకె గాండీవి తద్దు
ర్ధరదోర్దండాగ్రజాగ్రత్కుటిలధనురితాస్త్రంబు లభ్రింబుగప్పెన్
నరుండొప్పెన్ శౌరిరొప్పెన్ ఖగములవిడుపుం దప్పెనప్పార్థుకుప్య
చ్ఛరధారల్ చేరివారింపఁగ వసమరి భాస్వత్తనూజుండు పల్కెన్.

శా॥ అంభోజాప్తతనూజుతోడ ననిసేయం గార్తవీర్యారి దో
స్సంభద్వంసి పురారివైరి రణవాంఛం బట్టి కేల్గట్టి మ
న్ముంభీసంభవు ద్రోలఁ బెట్టిన ప్రవీణుండేమొ యన్యుండు త
ద్గంభీరాస్త్ర నిపాత మోర్వఁగలఁడే ధాత్రీబుధగ్రామణీ.

ఉ॥ నీజగజెట్టినేర్పునకు నీభుజశక్తికి నచ్చి మెచ్చితిం
జూజయశీలనానరుఁడు సూతజ చెప్పిన వారిలోన నే
రాజనుగాను విప్రుఁడను దానకు రాజనటన్న నుగ్రభూ
తేజము జేయుమంచు నవిత్య ప్రియనందనుఁడేగె వెన్కకున్.

సీ॥ అనిలనందనుఁడు శల్యుని మొగంబై చెట్టుపడవైచి చొరఁబాఱి పట్టుకొనియె
పట్టుపోఁదట్టి యుబ్బల్లి దుండల్లటు బిల్లమీటినయట్లు భీముఁ డమ్మె
ఉమ్మితౌనని భీమసేనుండు దృఢముష్టిఁ దప్పించుకొమ్మని గుప్పెలొమ్ము
లొమ్ము గ్రుద్దిన నింత సొమ్మసిల్లక మద్రభూభర్త చనుమఱఁబొడిచెయార్చె
పొడువుపిడుపును గెంగేలియడఁపు గెడపు
నిడుపు గుఱుచలనడుపురా పడుపు లెంచ
జడుపు లెంచని తోఁదెటి డుప్పుమేటి
మాత్రియన్నయుఁ జెనఁగి రున్నిద్రపటిమ.

క॥ వడఁబడి శల్యునఁ దొడిఁబడఁ। బుడిసిటి పట్టుగను బట్టి పుడమిఁ బడఁ గెన్
బడవైచిన మొదనొందలన్ । గుడిగొను దుమ్మ తఁడు తుడుచుకొనుచుంజనియెన్.

ఉ॥ భార్గవుఁ డుంగిరీటియును భర్గుఁడె కాకల భానుసూనుతో
మార్గణమేయుచోటఁ మతిమానుసులే బలిభీమసేనుఁడన్
దోర్గతశౌరుఁడొక్కరుఁడె తూఁటిపెనంగఁగ శల్యుతోడ వీ
రార్గళిమించి రెవ్వరొకొ యంచు సుయోధనముఖ్యులాడఁగన్.

శా॥ అన్యావార్యములైన కార్యములు చేయంబూని పాంచాలరా
ట్కన్యారత్నముఁ బత్నిగాఁగొనియె లక్ష్యంబేసి యీభూసురుం
డన్యార్థంబులు మానిపొందనుచుఁ గంసారాతి వారింప రా
జన్యానీకము లంతట న్నిజనివాసక్షోణి చేరెందగన్.

క॥ అట్టి హరిపట్టి కోలం। దొట్టున యంత్రంబుపడిన దొరలాత్మధరల్
మెట్టిరి పుణ్యము చెల్లిన। పట్టున నుడురాజి పుడమిఁబడిన కడంకన్.

॥ అక్కముక్కర పదిల మోయమ్మ కమ్మ [illegible] గవదకట్టి తగట్టు
బొట్టుజతనంబు ననుజ కఁబెట్టుకొమ్మ [illegible] వడిచిరి చేడెల్లా.

మ॥ వనజాక్షీకుచఘర్షహర్షరస [illegible] రాం
చన భూషాహృతి గూఢసంచర [illegible] బళ్వాళి
స్వనదన్యోన్య తనూపగూహనవలత్సంస్పారి సమ్మిశ్ర మ
జ్జన సమ్మర్దము మర్దళాద్యసిన దాస్పష్టోక్త మిష్టార్థమే.

శా॥ ఈపాళెబున నిల్తమింతయన మీరేవైష్ణవుల్ నేఁటికిన్
జాపాపాములు తత్వవాదు లదయుల్ పాపాస్వయంపాకమే
లాకల్లై గలదన్న మందరుబుధుల్ యజ్వల్ విధూతక్షుధన్
జేషేచేరెద మూరకంచుఁ బ్రజజాతెన్ విచ్చుమొగ్గైవడిన్.

సీ॥ విభవములెల్లఁజూచితిమి వేడుకదీఱె దిగంతరాగత
ప్రభుకరంబుఁగాంచితిమి బత్తెముచెల్లెను గుట్టుతోడ నేఁ
డభిమత మాత్మదేశముల కందఱమేగుటయంచు భూసురుల్
రభస లసద్గతిం దమపురంబులు చేరఁగవచ్చిరంతటన్.

ఉ॥ తెచ్చిన చల్దికూళ్ళతిని తిత్తులబియ్యము గార్చి కాసులన్
వెచ్చమొనర్చి వక్కలును వీడెము చేసియుఁ గోకమాసియున్
వెచ్చనినీళ్ళవాసి పొదివేసియు జానపదోచ్చయంబు ము
న్వచ్చిన యుబ్బుపోఁ దిరిగివచ్చె హుటాహుటి నూళ్ళచేరఁగన్.

క॥ ఆక్షణముసఁ జనిరల బుభుక్షితనూభవులు ద్రుపదపుత్రీమణితా
శిక్షాశన దీక్షాదళనక్షమ నిజభాగ్యకీర్తి నావెనుదగులన్.

శా॥ కావేరీసరిదంతరాళ పులినక్ష్మామధ్య విధ్యంతరా
ధ్యావాసానత కృత్తివాస కృపణార్తత్రాణ లోలానుకం
పావాలా తపసీయచేల రవిచంద్రాక్షాలయాలంకృతే
క్షావక్షా సరసీరుహాక్ష గజరక్షాదక్ష దీక్షానిధీ.

క॥ ధైవతకులకటీరవ ధైవతగాంధారతాన తతగానకళా
కోవిదవైరించని నానావైపంచి ప్రపంచనమితశ్రవణా.

పృథ్వి॥ జటీకృతపటీపతి స్వపృదు సాదపాదచ్ఛటా
పటీకృతఘటీ కుచద్వితయ గోపకన్యాఘటా
ఘటీకృతఘటీ కవత్పతి విధాతృసంధ్యానటా
నటీకృతపటీరజిన్మధు బిభేదకీర్త్యుద్భటా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వర సమాగత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమపౌత్ర రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీత మైన పాంచాలీ పరిణయంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరమణీ హీరమణీ। ధారమణీయాగ్రనఖర ధరితకపోలా
ఘూరితర భూరిచేలా। శ్రీరంగవిమానశయన శీతలనయనా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

మ॥ తులసీమృత్తిలకల్ విశుద్ధదశనల్ దోరంగుళీ కాశికా
స్థలముద్రాంకిత తామ్రముద్రికఁ బ్రభాతస్నాతఁ బశ్చాల్లగ
త్ఫలితశ్యామశిఖల్ బురాతన పరీతక్షౌమ లంబశ్రవ
శ్చలవర్ష వ్రతతంతుఁ గుంతిఁగని వాంఛల్ మ్రొక్కిరంతల్ సుతుల్.

వ॥ మ్రొక్కి యక్క యొక్కభిక్షంబుఁ దెచ్చితిమనఁ దత్క్షణమ దక్షిణదిగ్రక్షతనయా
గ్రక్షోణిరాణించు నప్పద్మదళాక్షి మీరేవురు నుపయోగింపుండని పుండ్రేక్షు
ధర్మసామ్రాజ్యలక్ష్మి నాఁబఱ్చిమక్షితి నీక్షింపందగిన యరవిందాక్షిం గటాక్షించి
ధర్మభీతయై మాత ధర్మతనూజాతున కిట్లనియె.

శా॥ కంటే కన్యకయా లెఱుంగకయ భిక్షంబేవురం బంచుకొం
డంటి న్నాపలుకింతతప్పదు మదీయాజ్ఞల్ విడంజాల రి
ట్లుంటేనల్ ధరనవ్వునన్న యమజుం డయ్యర్జునుంజూచి కై
కొంటొప్పల్ సతిఁదెచ్చు నీకనుటయుల్ గోత్రారిజుం డిట్లనుల్.

క॥ కొండికవారికిఁ బెద్ద లు। టుండఁగ సతిఁ బెండ్లియాడు టుచితమె మీరే
కొం డిఁదటియనుమతమిది। యొండొకపలుకేల యనుచు నుండెడువేళల్.

ఉ॥ అండజరాజయాన వదనాబ్జముపైఁ గుచకుంభపాళిపైఁ
గండతలంబుపై నెడఁదకన్నులపైఁ గబరీభరంబుపైఁ
బాండుతనూజపంచక మపారకృపారస మానసంబు దృ
క్కాండమువంచెఁ గంజభవు కట్టడదప్పనె యెట్టివారికిల్.

సీ॥ అటుల చపలాక్షిపై మోహమైనగురికి। నేకమగు నెంచి మనమిందఱిందుముఖి వ
రింత మిది వ్యాసునానతి యింతెయనుచు। నన్నతమ్ములతో నాడునవసరమున.

క॥ ముసలాయుధకరుఁడును మరి। కిసలాయుధగురుఁడువచ్చి కృపఁగనిరి సమి
ద్వ్యసనాభ్యసనారిజన। శ్వసనగ్రసనద్విరసన సమభుజు యమజుల్.

సీ॥ కనిరెఱింగించుకొని ధర్మతనయునకును। గుంతికిని మ్రొక్కి భీమఫల్గునులఁ గౌఁగి
లించిమాద్రికొమాళ్ళ దీవించియున్న। రామకృష్ణులతో ధర్మరాజుపలికె.

క॥ కుశలమా మీకు బాడబగూఢవేష। భూషణాలంకృతుల మమ్ముఁ బాండవేయు
లకటా యేరీతిఁ దెలిసితి రన్న నగుచు। ధర్మసూతికి నందనందనుఁడు పలికె.

చ॥ క్షత్రియతేజము దెలియఁజాలరె ధీనిధులైనవారు భూ
మిత్రిదశాకృతుల్ గులుతె మీగులు తేయులె తెల్పఁజాలెదిక్
ఛాత్రిఁ బ్రభూమరేఖలు ధనంజయుఁ జూపవె యాధనంజయు
క్షాత్రమె బైలు చేసెననఁగా యమసూనుఁడు హర్షితాత్ముఁడై.

మ॥ కరటింగాంచిన తండ్రిపీవ ధృవు దక్షారాహితిక్షీణున
కుశుఁగాఁ బట్టము గట్టినట్టి యజహాత్కారుణ్య పాథోధి వి
వరిపూర్వీస్వరణార్థికిచ్చు దొరవీవా నాఁటికె నేఁడు నిక్
గరుడస్యందను నందనందను ఘనుం గంటింగదా మాధవా.

క॥ ద్వారక యెక్కడ ప్రభపతు। యూరెక్కడ యూరిలోన నొకకడఁ గుం
కారాగారంబెక్కడ। యీరరు దెంచుటకు భాగ్యమేమందు హరీ.

సీ॥ కడుఁజిక్కియుక్కఁడెక్కడమొ ఆ పెట్టునోయని యక్కడిదెక దాహాళినీకు
పట్టియెన్వఁడు బంటుఁగట్టి కొట్టించునోయని యక్కడిదెకదా కనికరంబు
రిప్రుఁడైన విపత్తులెపు డడ్డపడు వాకోయని యక్కడిదెకదా యాదరంబు
తలిదండ్రిప్రాపులో దాసుఁడెంత వెలునో యని యక్కడిదెకదా యమితకరుణ
తనులతాయాసమెంచెదో తనవు దాఁచు
కొనెదొ యీగికిఁగొంకెదొ కొసరసిడెనొ
కొలుపగొలిచిన మది నమ్మకొన్న నిన్నె
యన్యులఁదలఁతురె రక్ష కంబుజాక్ష.

క॥ మాతండ్రి గుఱు తెఱుంగుడు। మాతల్లి పితండ్రివైన మాధవమాకిక్
ఖ్యాతవు నేతవు హితసం।ధాతవు గద యాదవాభ్యుదయకర హృదయా.

వ॥ అని యని వారితో దితఖనిర్యై కని యాతండు కొనియాడిన,

గీ॥ లక్కఋులు చెంత నొక్కింత మొక్కవోక। పెక్కసప్రుఁ గౌరవుల నెల్ల లెక్కగొనక
కన్యఁగై కొంటి రిఁక మేలుగలుగు ననుచు। నతనినూరార్చి సబలుఁడై యరిగె శౌరి.

ఉ॥ అ తట నందనంబిలిచి యా ద్రుపదుండు కుమారిఁగొన్నవాఁ
డెంతటివాఁడొ పేరు కులమెయ్యది యో నెలవెద్దియొక్కొ యా
వింతయుఁ గాంచిరమ్మనుచు వెంటనె పంపినఁ గుంభకార గే
హాంతముఁ జేరి వేఁడెలిసి యాతఁడు గ్రమ్మఱి తండ్రికిట్లనెన్.

శా॥ వారయ్యుద్దమునఁ గృష్ణఁగూడి ఘుటకృద్వాహాప్తులై యొక్క వృ
ద్ధాగత్నంబునకుం బ్రణామమిడి రంతన్ భూసురశ్రేణికిన్
గారాబుగుండనుపం జతుర్ద్విజులు భిక్షుం జెత్తిరే సేద్యుఁగన్
దా రెల్లన్ భుజియించి కూర్కెదరటన్ దర్భాజినాస్తీర్ణులై.

క॥ గోత్రామరులో క్షత్రియపుత్రులొ కావలయు నల్ల భూసురవేషుల్
ధాత్రీశ యితరజాతి చరిత్రులుగా రుక్తిరూపరేఖలు చూడన్.

సీ॥ ఇప్పుడా రాజనాలితమెచ్చని మచ్చికంటికాబిన్నాలవంటకంబు
పళ్ళెరంబిడులోనై పాకపత్యము చేయు కలికికాయుండలి కడలుకుడుపు
చెంగల్వవిరిశయ్య నంగ మొత్తుటకులుక బిబ్బోకరాశి కాదబ్బపాస్ప
మణులయొడ్డాణం బమర్చిన బరువెన్ను కన్నెకాయార్వుఅ కాళ్ళమొప్పు
బాత్రురే విధియంచేయువడని కాపురము విలోకించి పాంచాలిప్రాపుగాంచి
సంచలించెను మామకస్వాంతవీధి। చెలువభాగ్యంబు దేవరచిత్తమధిప.

శా॥ అంచుంబల్కఁ బురోహితుంబిలిచి జాత్యాకుల్ విచారించి ర
మ్మంచుంబల్కిన ధర్మజుంగని యతం డాశ్చర్యచర్యల్ తనీ
యాంచద్రూప మెఱింగివచ్చి ద్రుపదక్ష్మాధ్యక్షుతోఁ జెప్పినన్
జంచద్ఘోటరథంబు తేర్పఱచి ధృష్టద్యుమ్నుఁ దోడ్తెమ్మనన్.

ఉ॥ ఆతఁడు తీవ్రయత్నమున నచ్చటికేగి పరేతరాట్తనూ
జాతుఁ గాంచి యానృపుఁడొసంగు సపర్యలకుబ్బి పార్షద
క్ష్మాతలనేత రమ్మనిన చందముఁ జెప్పిన మాతృభామినీ
భ్రాతృపరీతుఁడై నగరిపజ్జకువచ్చె రథాధిరూఢుఁడై.

మ॥ అలఘుప్రాస శరాసధారుల యుగవ్యాయామ బాహాయుగా
ర్గళులన్ లోహకవాటగాఢతర వక్షఃపీఠవైశాల్య ని
ర్మలరేఖాఘనులన్ ఘనాంగ సుషమామార్తాండులం బాండవే
యులఁ బాంచాలుఁడు చూచి బాహుజులెయం చూహించె నేతేరఁగన్.
చనుదెంచి యిటులు కుంతీతనయులు తనయొద్ద రాజతనుజోచిత పీ
ఠిని నిశ్శంకతఁ గూర్చుండినవారికి ద్రుపదుఁడిట్లనియెఁ బ్రియమెసఁగన్.

శా॥ అయ్యా మీరలు బాడబాగ్రణులో బాహాజన్ములో ద్రౌపదిన్
దివ్యంబోడి వరింపఁగా వసుధకేతేఁజూచు నాదిత్యులో
మీయూరుం గులగోత్రముల్ తెలియ కీమీనాక్షి నుద్వాహమేఁ
జేయంబాలనటన్నఁ బాండుతనయ జ్యేష్ఠుండు తానిట్లనున్.

అయ్యమకుంతి ధర్మజుఁడనే నితఁడగ్ని సుహృత్తనూభవుం
డియ్యన యింద్రసూనుఁ డలయిద్దఱు మాద్రికొమాళ్ళు మున్నమా
యయ్యను పాండురాజనఁగ నారసినాఁడవె యిప్పిమాకతల్
నియ్యములియ్యడానా యని లేదొ తలంపుఁడుమాట లేటికిన్.

అనిపలికినఁ జెవులకు సుధ। గనిచినికిన యట్టులైనఁ గాంపిల్యవిభుం
డనుమోదలహరి విహరిం। చెను హరిహరియనుచు వారిసేయము గనుచున్.

అక్కయిబుదక్క నొక్కరుఁ। జిక్కక యిక్కుంతితోడఁ జేరితి రేటుల్
నిక్కనకని ధర్మజుచే। నక్కథవిని నిందచేసె నక్కురురాజున్.

భూపాలనతఁడు సైరిభ। వాజి వజీరుని తనూజునగ్నిత్రతేజున్
బూజించి కొన్నినాళ్ళకు। రాజన్యులు కొలువ ధర్మరాజునకనియెన్.

ఆఖండలనందనుఁడీ। రేఖాఖనికన్యకాబ్జ రేఖానిటలా
రేఖాశిఖామణికిఁ బతి। యైయెఖేదంబడఁచె మోదమలరియెపొగడన్.

[illegible]చామరము। స్వయంవరానులబ్ధలబ్ధవర్ణవర్ణనీయ ను
త్రిప్రియాత్మజాత నర్జునుండు పెండ్లియాడునాఁడనన్
వయోధికుండనేను వాయునందనుండటుండఁగా
నయుక్తమింద్రభూవివాహమంచుధర్మరాజనన్.

అన ద్రుపదుఁడగ్రజులు మీరలైనఁ బెండ్లి
యాడుఁడన నేవురమును గల్యాణమాడు
మత్తలోదరి మాతృవాక్యంబు కులగు
రూక్తియును నిట్టిదదెమాకు నుచితమనిన.

బహుభార్యలొక్కరునికి। న్సహజంబగుఁ బెక్కుమగలు [illegible]
విహితంబగునా యదియే। మహిలో లేదనుచు ద్రుపదమహి[illegible]

పలికి లౌకిక వైదికప్రకట ధర్మ। తత్వవిదుఁడవు ధర్మ[illegible]
నీనుడువుతప్ప దెల్లి యీపేనుఁగుంతి। యును విచారింతమని [illegible]

ప్రొద్దుముద్దుకొమార్తె పురిటింటిపసిబిడ్డ భరతాన్వయప్ర[illegible]
పాఁగబ్బఫుంబల్కుబడి చిక్కుదీర్పరి గారుడాదిపురాణ[illegible]
రాచబాపన చిప్పారవ్వముమ్మనుమండు శుకయోగి వర[illegible]
తొలుకాఱు మొగులు క్రొందళుకుమేనిమిటారి యటిపి[illegible]
కేలుకెందమ్మి దండంపుగోలవాఁడు
నటులకటిబద్ధపటుకృష్ణవర్మనిర్మ

లాంబర పరాయణుఁడు బాదరాయణుండు
కరుణఁజనుదెంచెఁ బాండవాగ్రజునికడకు.

గీ॥ ఇట్లుచనుదెంచు మునికెదురేగిమ్రొక్కి। ధర్మతనయాదులర్ఘ్యపాద్యంబులిచ్చి
రత్నపీఠిక నిలుపువారలను గుశల। మరసియున్నంత ద్రుపదుఁడిట్లనియెమునికి.

చ॥ పలుకుశిలాక్షరం బుచితభాషణుఁ డీయమనందనుండు నేఁ
డిలసతి నేవురుం బరిణయించెదమంచువచించె ముజ్జగం
బుల నడవళ్ళెఱుంగుదురు ప్రోడలు మీరిటువంటివర్తనం
బిలఁ గలదేని తెల్పుఁడన నిట్లను ధర్మజుఁడిందఱున్వినన్.

క॥ నగవునకుంగలనైనం। దగులునె మామకరసజ్ఞఁదప్పంబలుకుల్
తగవిదినూకేగురకుం। జిగురాకుంబోఁడిఁ బెండ్లిచేయుటయొప్పున్.

క॥ మును గౌతమఋషికన్యక। తనమ తపోగతివరించెఁ దగనేడ్గురన
ట్లనె దాక్షాయణియను ముని। తనుభవతా భార్యయయ్యె దశపురుషులకున్.

క॥ గురువులలో జనయిత్రియె। పరమంబగు గురువు జననిభాషణమె నిజం
బరయ వృథసేయరాదన। ననవరునకు ననియె ద్రుపదనందనుఁడంతన్.

శా॥ సత్యముగాఁగ ధర్మమువిచారముచేయ నశక్యమేరికిన్
నిత్యవిధిజ్ఞుఁడార్యగణనీయుఁడుగానఁ ద్రిలోకవంద్యుఁడీ
సాత్యవతేయుఁడీయన వచస్థ్సితివంక శుభంబటన్ననా
వ్రత్యవతంస మాద్రుపదగాణ్మణికిట్లను నప్పుడొప్పగన్.

ఉ॥ కుంతియు నేలతప్పఁబలుకున్ యమనందనువాక్యమేల యొ
క్కింతయుఁజుల్కనౌ జగతి నిద్దఱిసుద్దియు దేవతావరం
బింతెకుమారి నేవురకు నిమ్మిది దైవకృతంబటంచునే
కాంతగృహంబుచేరి యితిహాసము చెప్పఁదొడంగె నత్తఱిన్.

గీ॥ తొల్లి నాలాయనియనంగ దొరయునింద్ర। సేనసతియస్థిచర్మావశిష్టకష్ట
తనునిఁబతిఁగుష్ఠరోగి మౌద్గల్యువృద్ధుఁ। దగభజించుఁ దదుచ్ఛిష్టమొగిభుజించు.

గీ॥ అంతనొకనాఁడు నిర్మలస్వాంతమౌని। మౌళిభుజియింపఁ బాత్రలో వ్రేలుదునిసి
పడినమది నీసడించక కడకుఁదిగిచి। వైచి భుజియించె నప్పతివ్రతలతల్లి.

క॥ భుజియింపఁగఁ గనుఁగొని ముని। నిజభక్తికి మెచ్చి యెద్దినీకిష్టంబో
గజగామినియిచ్చెదఁగోరుమ్మ జగమ్ము నుతింపనన్నముద్గియపలికెన్.

గీ॥ నాథ నీయందు భోగేచ్ఛ నాకుఁగలదు। హేయరూపాకృతులు సూపకిక్షుచాప
రూపసంపద సొంపుదార్కొనఁగఁ గోర్కి। దీర్పుకందర్పకేళి నీనేర్పుకలిమి.

శా॥ పరమానందకరంబధః కృతపరబ్రహ్మాం బసారీకృతా
జరసద్రూపోత్పద మాహృతద్రవిణ చంచల్లాభలోభంబు శం
కరవాచ్యాన్యము సర్వసమ్మతమనేకప్రాపితానీకమా
సురతంబవ్వారి కెట్టింజేయదిదియే సుమిష్టమాత్మేశ్వరా.

క॥ హృదయేశునిండుకౌఁగిట। వదలని మదవతికివయసు వ్రాలమరతిరా
ట్కృదనంబులేని ముదితయ। ముదియుటయెంతయ్య సకలమునికులతిలకా.

ఉ॥ సిద్ధరిచేత నేతయిడుగళ్ళ నఖాంకము నాభినామముక్
సిద్ధప్రమోవి కెంపు జిగినిచ్చలపుం గుతికంటు కెంపుసొం
పద్దముచూచి చొక్కు ముకురాననభాగ్యమె భాగ్యమొక్కెడక్
ముద్దియపాన్పుపై నవలిమోమిడి త్రెళ్ళుటలేటిభాగ్యముల్.

క॥ తనపనిముని నాలాయని। కనువగునని యేనురూపులంది సహస్రాం
శుని లేరుపయింజనిచని। వినువాఁకంగ్రుంకి మేరువిహరణరతుఁడై.

సీ॥ ఒకనాఁడు క్రీడించుశకునేడుదిత చారుతరసుమేరున మేరు తరుతటముల
నొకప్రొద్దురతిసల్పు సకలద్రుమచ్ఛాయ మలయాద్రి వలయాద్రి మహితగుహల
నొకవేళవిహరించు సికతాలయోత్తాల హిమశైల సుమసాలసముదయముల
నొకప్రొఁటు సుఖియించు శుక ఘోటబలచూతకులనీత కలధౌత కుధరతటుల
నటులితర గంధమందరాచల పటీర।
కుటజ విటపిచ్ఛటాకుంజ కుటిలనిటుల
జటిలనిటులాంజికుఁడు నటత్కుటిల చికుర
ముకురముఖిఁగామ సంగ్రామమునఁ గరంచె.

గీ॥ గహనబహుమహీధర గుహాకటకకటితతటుల। నిటులమౌద్గల్యమౌని యయ్యింద్రసేనఁ
గూడికొని పెక్కువేలేండ్లు క్రీడసలిపి। యంతసంతుష్టుఁడగుచు బ్రహ్మత్వమొందె.

క॥ పతియేగినతతి గ్రాఁగిన। సతిరేఁగినవలపుతోడ జాతినవ్రీడక్
బతియోగము రతిభోగము। హితరాగములేనిదాని కిట్లనివగచుక్.

శా॥ మౌద్గల్యానత వాలఖిల్యనుత నైర్మల్యా యహల్యాధరాం।
చద్గల్యాకృతి దానదక్షతరవాక్సత్యాంఘ్రిసేవారతా
త్వద్గాఢాపఘనోపగూహన కళాదర్పానుకూలక్ నిశా
షిద్గాంశూత్కరముద్గర ప్రహరణచ్ఛిన్నాంగఁగావింతురే.

మ॥ పసఁటింబాసిన వానిమోముఁగను నప్పాపాత్ముఁడు న్వేసవిక్
మిడిమధ్యాహ్నము పైనమైకదలువానిన్విన్నమంచుండొక

ప్పుడు రామస్మరణంబు చేయనియసభ్యుండున్నచోనున్న య
జ్ఞుండుఁ గన్పడఁడాత్మదృష్టికనవా సన్మౌని సంక్రందనా.

చ॥ చందురుఁడంత నీమొగము చందమువాఁడని లోకులాడుటల్
వినుటగాని చూచుటయు లేదెటువంటిదొయాసమాని సం
క్రందన డెందమాపక మొకంబొకయించుకయెత్తి నేఁడురా
కేందునిఁ జూడఁగావలసె నెట్టిని కన్గొననున్నదాననో.

ఉ॥ వింతకవుంగిలింతల నవీన గళధ్వని యెచ్చరింతలన్
దంతనఖక్షతంబుల నితాంత కచాకచిపైరుచిన్ శచీ
కాంతవనీనిశాంత శశికాంత శిలాతల కంతుకేళిగ
ల్గింతలు గొల్పునాఁటితగులే మనసయ్యెడు నేమిసేయుదున్.

క॥ ఉపవసిమునివై శమివై। తపసివినై యునికిఁగనితో తాపసలోక
ద్విపమాయని కృపమాయని। జపిరాయని వెదకి మదనశరబాధితయై.

ఉ॥ ఇంచుకతీపువింటికుదయించఁగఁజేసి గుణంబుచేతఁ బా
టించిలకోరి వాసనగడించి పటూనికి టెక్కెచాలు గ
ల్గించితినం చయోసుదతికిన్ మదిలేని భయవ్యథలల్ సమ
ర్పించెదు కన్నవారలకు రెండుదలంతురె భావసంభవా.

ఉ॥ కేవలనిష్ఠునప్రథన కేళిమెయింబురుషాగ్రగణ్యులం
గావక నొంపఁగావలయుఁగాక యకారణవైర మబ్జరే
ఖావరకంతులన్ దలిరుఁగత్తులఁ గుత్తుకఁగోసి నెత్తురుల్
దాఁగెడువాఁడవీవు నొకరట్టడిబంటవె సూనసాయకా.

క॥ గాంగేయాంగులనిలుపఁ। కంగొని తెరవాటు గొట్టఁగాఁ గఁదనేఁడో
యఁగభవభువనమున నొక। భంగిఁ దొరవై తెకీవు ప్రద్యుమ్నుఁడవై.

క॥ ఉడుపతి హిమఘృణిచేబలెఁ। దడిపాఁతన్ గొంతుగోయు తగవెటిఁగివో
కడుమెత్తని తలిరాకులఁ। బడఁతులమెడగోసెదీవు బాపురె మదనా.

క॥ రూపైతెవెటులనోయి ని। శాపతి దోషాకరుఁడవు జైవాతృకతన్
బాపీఁరాయువను నా। లాపములు నిజములయ్యె లలనామణికిన్.

క॥ సోముఁడనంధకవైరి న। హో మృగలాంఛనుఁడనయు నంభోజముఖీ
స్తోమము పైబయకాలో । ద్దామతఁగనిపించెదీవు ధవళమయూఖా.

గీ॥ విషముగ్రక్కంగఁ జూచెద వేసశిఖి। నీభుజంగుండనంచునో నీరజారి
యైనహరవాహుగాక నీయాటలీడ। నగునె యండజరాజ యానాంగణమున.

క॥ శేటిం దాఁచుకొనవా ము। న్నీట న్నడయాడలేదో నిను ద్విజరాజం
చేఁతకెఁ బలుకన్ గోకా। ఖేటక పాటవ కిరాటకేసరివి శశీ.

శా। సాయంసంధ్యకు రావొకప్పుడది నష్టంబైన మధ్యాహ్న సం
ధ్యాయోగం బొకయింతలేదెకద ప్రాతస్సంధ్యకున్ సింధువున్
డాయంబోయి మునింగి పైటఁ గనుపట్టంగాన మేమీ తమీ
నాయూష న్నియమంబులేమ ద్విజరాజత్వంబు నీకర్హమే.

సీ॥ కామికళ్యాణహరుఁడు చక్రద్విజాప। హరుఁడు గురుతల్పగుఁడు సురాహారకర్త
మఘహితానుగుఁడని నిన్ను మనుజు లాడి। కొనరె పంచమహాపాతకుఁడవు చంద్ర.

శా। గాటంపుం జనుదోయి నాభికుహరీక ప్రేమోరువుల్ నీకయో
పాటీరాగమొ పంకజాకరమొ రంభాకేళి కాంతారమో
తాటంకి న్యభిరామ గాత్రములపై ధాటీసమాటీకముల్
పాటింపందగవౌనె మందపవనా పాటల్యటజ్జీవనా.

ఉత్సాహ॥ కోకనద మృగీలలామ కోటికా సమీరమా
ప్రేమ మడఁచనిమ్ము కలువతేనె చాసమీరమా
నీకుఁ గొమ్మయంగమింతె నిత్యవాస మీరమా
మాకు విన్నవించనేల మలయగిరి సమీరమా.

గీ॥ అనుచు రతిభోగములఁ దృప్తిగనక తన శ। రీరమంతట రోసి పరిత్యజించి
కాశిరాజను ఋషికిఁ జక్కఁగ జనించి। పెక్కువర్షంబు లయ్యెంటఁ బెరుగుచుండి.

ఉ॥ చక్కఁదనంబు రోసి వనిచక్కటికిం జని కంజపత్ర యా
రిక్కలరాయనిం దలధరించిన వేల్పుగుఱించి నిష్ఠ పెం
పెక్కఁ దపంబుచేయ యమహోతి మదాప్త సురేశ్వరాశ్వినుల్
చొక్కి నిజాంశజప్రమద సమ్మనిరంత భవాంతరాప్తికిన్.

వ। ఒకకాలంబు జలానిలాశనముచే నొండొక్క కాలంబు పా
నాక పాదాంబురుహంబు నిల్కడలతో నొక్కొక్క కాలంబు పం
చ కృశాన్వంతర భాగసంస్థితులతోఁ జంద్రాననామాళి మా
ర్తిక మత్యుగ్ర తపంబుచేసె జనతాకీర్తుల్ ప్రవర్తిల్లఁగన్.

సీ॥ కేరాచగేదంగి రేకుక్రొవ్వెదతోడ కట్టుకన్ జేగురు బొట్టుతోడ
రవణంపుకెమ్ము మ త్తైపుకంటసరితోడ మెడకప్పుకస్తూరి పెడఁగుతోడ
తియ్యవిల్ దొర బూది తెలిగందపొడితోడ గాడ్పుఁదిండి పసిండికడెముతోడ
పులితోలు చిఱుతపప్పళి పచ్చడముతోడ మొనపున్కదాకాలి మువ్వతోడ

కక్షపాలికతోడ మహోత్సుకోరు । రూక్షతాదీక్షతోడఁ బద్మాక్షితోడ
వీక్షణీయుఁడగుచు నిటలాక్షుఁడబల । కక్షయక్షమకపుడు ప్రత్యక్షమయ్యె.

క॥ ఇటులు ప్రసన్నుండై ధూ । ర్జటి వేఁడుము వరమటన్న సతిపతిదానం
బిటు ఘటియింపుమటంచుం । బటువాచాప్రౌఢి నేనుమాఱులు పలికెన్.

క॥ పలికిన కలికిం గనుఁగొని । యళికాంబకుఁ డిట్టులనియె నైదుగురం భ
ర్తల వరియించెదు నిజ మో । జలజాక్షీ యింక నొక్కజన్మమునందున్.

వ॥ అనిన విని వినతయై వనిత యవనీతలంబున నొక్కసతికిఁ బెక్కండ్రు మగలగు
యనుచితం బగుం గావున నే నొల్లనన నల్లన గిరిజావల్లభుం డిట్లనియె నావచ
బున నేవురు పురుషులందు ధర్మ మెడయకుండునట్లుగా వరంబిచ్చితి మెచ్చితిస
సన్నుతాంగి యంగీకరించి యేవుర వరులందుఁ బ్రత్యేక రత్యనుభవంబును గామ
విభవంబును బతిశుశ్రూషా మనీషా విశేష కామభోగేచ్ఛా సౌభాగ్య భాగ్యంబు
ప్రసాదింప వలయుననఁ దానికోరినవరంబిచ్చి గంగాతరంగిణీ తీరంబుననున్న యా
ఖండలు నాయండకుం దోడ్కొనిరమ్మనిన నక్కోమలి యట్లకాకయని కోకిలవా
పినాకపాణికిం బ్రణమిల్లి యాక్షణంబ చని సహస్రాక్షుం గంగాక్షోణిం బరికించు
చుండె నట దండధరుం డనిమిషారణ్యంబున సత్రయాగంబు గావించుటం జే
మానవులు సుఖజీవులైన మహిమకు సహింపక శతముఖముఖ సంఘంబు చతుర్ము
సమ్ముఖంబునకుం జని దేవామర్త్యులమర్త్యులయిన మాకును వారికి నంతరం బెద్ది
యని తహతహపడిన దేవతలకుఁ బితామహుం డిట్లనియె జముని తేజంబును మీ
తేజంబునుం జేరి యేవురు రాజులై జనించి వారయ్యంతకుచేతకు హేతువగుదురనిన
బురుహూత సహితంబుగా బృందారకబృందంబు మందాకినీతీరంబు చేరునప్పుడు
తత్తటినీమధ్యంబున నొక్క యణుమధ్యామణి మనస్తాపంబు నిలుపోపక యయ్యవ
రంబున.

మ॥ కుధరానర్గళ వృష్టిపోలె వలిచన్గుబ్బన్ దృగంబుల్ పడన్
విధుబింబానన యేడ్చెఁ దత్తటవనీ వేల్లత్పయోజోల్లల
న్మధుపాన ప్రథమాన షట్చరణ నానారుఝంక్రియా హంక్రియా
మధురేష్వాస గుణాంకగీతలహరీ మంద్రశ్రుతిప్రౌఢిమన్.

క॥ అన్నీలవేణి యేడ్చినఁ । గన్నీళ్ళన్నియును గనకకమలములయ్యెన్
వన్నులు తామరలుంబలె । నున్నవనం గూడు చెట్టు లున్నయ్యలకున్.

క॥ అచ్చెలికన్నీళ్ళు సువ । ర్ణోచ్చ సరోజోచ్చయంబు లుదయించుటకున్
విచ్చలవిడి నచ్చెరుపడి । యచ్చేడియఁ గని వియచ్చరాధిపుఁ డనియెన్.

తృతీయాశ్వాసము.

క. హాలా హేలాయేడ్చెద! వీలాగున వచ్చు కేమి యెవ్వాతె వనది
క్ష్మాలక నాతెఱఁ గెఱుఁగం! జాలిన నా వెంట నింతఁ జను దెమ్మనియెన్.

వ. అట్టు రమ్మన నమ్మఘవుండు మగువ పిఱుందన చనిచని.

ఉ. నుంచఱఁగాంచె దిగ్గమణముఖ్యుఁడు వారుణవేషభాషణున్
మందరకంధరా కనకమందిర మధ్యవితర్ద్య మంద పా
రందర నీలకందర ధురంధర సింధురవైరి పీఠ వా
సేందుకళాకలాపు హృదయేశ్వరితోడను నెత్తమాడఁగన్.

క. కాంచి వరుణుండు కాఁగఁదలంచి పలికె వజ్రి నాబలం బెఱిఁగియు నీ
కాంచన పీఠికపై వర్తించి చలించవు నమస్కరించ వయారే.

ఉ. కన్నులువేయి చేయి గురుకైదువు వజ్రము రాజ్యమంటిమా
యన్నిటికెక్కుడక్కజపు టాజియుఁ గొండలతోడి దీగియున్
మున్నె సుపర్వశాఖి గజముం జవుదంతి సురల్ భటాలి నా
కన్నఁగలాఁడె యెక్కుఁడు మహాత్ముఁ డహంకృతి నీకు నర్హమే.

మ. అనినన్ రుద్రుఁడు రౌద్రవీక్షిత సహస్రాక్షున్ నిరీక్షించి యొ
య్యన నెయ్యంబున నెత్తమాడఁగ మదీయ క్రీడ వారించె నీ
తనినోయుగ్మలి పట్టితెమ్మనినఁ దత్కన్యా కరస్పర్శనం
బున ధాత్రిం బడి చేష్టదక్కినను శంభుం డింద్రుతో నిట్లనున్.

వ. ఆఖండలా యఖండ లాఘవాలాపంబులం గోపంబు పుట్టించితి దిట్టవేని గట్టితనం
బేర్పడ నిప్పర్వతశిఖరంబుఁ బెరుకుమన్న మొదటి యేలికను నానతిం దానతిత్వరిత
గతి శిఖరంబంటి మార్తాండ చండకిరణంబులు రెండు విధంబులై యుండుటం జేసి
యాత్మసమానుల నలువురం జూచి యేలాకో యిట్లేను నేనువిధంబులయితినం
చునచ్చెరుపడియున్న వియచ్చరవరులం గాంచి పంచముఖుండు మనుజయోనిం బుట్టుం
డనిపంచె వారును వైవస్వతశ్వసన పాకశాసనాశ్వినులు తమకు నాధారవర్తులుగా
ధర్మజ భీమార్జున నకులసహదేవులనఁ బుట్టిరి మఱియుఁ జతుర్ముఖ ప్రార్థితుండైన
యచ్యుతు సితాసిత కచద్వయంబులు బలభద్రకృష్ణులై దేవతాహితార్థంబుద్భవించిరి
వారికి వాసుదేవుండు సహాయుండయ్యె నయ్యింద్రులకు నేకపత్నిగాఁ దపంబాచ
రించి శ్రీమూర్తియైన పాంచాలి హోమకుండంబునం బుట్టెనని చెప్పి నమ్మవేని
యిప్పుణ్యుల పూర్వకాయంబులు చూడుమని ముని దివ్యదృష్టి యిచ్చి చూపిన రమ
ణీయమణికుండల గండమండల సంశోభిత తటఘటిత హాటక మకుటహరిదశ్వ వైశ్వా
నర వర్ణవర్ణనీయదేహుల నాజానుబాహుల ధీరుల నేవురను వారికిఁ దగిన సౌంద

ర్య ధుర్యంబును నపూర్వవ్రతంబు చేసిన యక్కన్య పూర్వదేహంబునం బూర్జ
యద్భుతం బందియున్న యన్నరపతింగూర్చి యిట్టివిశేషంబులు తొల్లియుం గల్గ
దైవానుమోదితం బిది పాండవుల కేవురకుం బాణిగ్రహణంబు చేయింపుమని యొకు
బజెచి యుధిష్ఠిరసమీపంబునకు వచ్చి కృష్ణద్వైపాయనుం డిట్లనియె.

క॥ లోకోత్తరదినమిది రజనీకాంతుఁడు నేఁడు రోహిణీయుక్తుండై
మీ కనుకూలత నున్నాఁ। డాకన్యక వరుసఁ బెండ్లియాడుఁడు మీరల్.

క॥ అని యానతిచ్చి చనియెన్। మునిమౌళి పృథావధూతనూజ మనోజుల్
పనిఁబూనిరి పాంచాలీ। వనజాయతలోచనా వివాహోత్సుకులై.

శా॥ కావేరీ లహరీపరీత హిమరుక్కాసారవా సాదరా
సావేరీ ముఖరాగ భాగ్యహిణ భూసంగీత భంగీగతా
కావేరిస్మిత పల్లవీసదృశ రంగద్వల్లవీ వల్లభా
భావేరీ భవదోంఘ్రియామయ సమభ్యంచ ద్విమానాంతరా.

క॥ సప్తీకృత పత్రీశ్వర। సుప్తీకృత జలధిదర్శ శోధకశయ్యా
సుప్తా సప్తప్రాకా। శాప్తాలయ హస్తకేసల యస్థితమలయా.

భుజంగప్రయాతము॥ తృణావర్తహారీ నదీభూవిహారీ
ఘృణావర్తనాప్తా శమీశానగోప్తా
ఫణానర్తనాల్పా శ్యభామాగ్రతల్పా
ప్రణావర్త దాసాధిపధ్వాంతవాసా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసమా
గత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమ
పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీతంబైన
పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీరంగనిలయపాణి మ।ణీరంగద్వలయ విశిఖనికృతోదన్వ
త్తారంగ విలయగుణ నట।నారంగన్మలయ సహ్యనగజానిలయా.

వ. అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

క. ఘనఫణిమణితోరణ ఘృణి। కనకాంబర కాయమానగణపత్రములన్
మునుపంటి పురముగాదిది। యనిపించినపార్షదాలయము గనిపించెన్.

చ. చిగురుల తోరణంబులును జీలుగుబుఱ్ఱ లనంటికంబముల్
పగడపుగుచ్చు లద్దములు బంగరుప్రాఁతదుకూలజాలముల్
మొగలివిరుల్ సరుల్ సవరముల్ ధ్వజముల్ గజనిమ్మపండ్లు నం
దగ నగరీగృహంబు లడరున్ రథముల్ కయిసేయుకైవడిన్.

ఉ. మేకులతీరులాకురుఁజు మీఁదులఁ జెక్కిన చెక్కియంబులా
గారుడరత్నతోరణ ధగద్ధగలా తెలిగచ్చుమచ్చులా
చేరిమిటారికత్తియలు పెట్టిన ముత్తెపుముగ్గుసిగ్గులా
యారతినాతిప్రాఁత పనులంగడి ముంగిళులా పురంబునన్.

క. పట్టుంజల్లియు సవరము। కట్టాణిమెఱుంగు ముత్తెకపుఁదోరణము
పట్టునఁ జెలిపట్టుము మే।ల్కట్టొకటిం బట్టణమునఁ గనమెట్టి [illegible]

క. చెంగావి కట్టుగట్టని। ముంగిలి ముత్తెంపుముగ్గు ముంపనిదశల్
బంగరు చిత్తరువెత్తని। యంగణముం గానమెందు నప్పురమందున్.

సీ. గ్రామణి ఘటమాన కటకాయమానంబు దర్వీముఖాకృతి తత్త్వ [illegible]
భిత్తికాలంక్రియా భృత్యభృన్నిశ్రేణి భస్త్రికాజన గళత్వాంసు [illegible]
నటమారజిక వధూనతినందదధికారి యార్తనిస్వనమాంసలాజ [illegible]
ఘోషవద్గోధూమ మాషఘరట్టంబు బహులశర్కరతైలపక్వ [illegible]
ఘస్రఘటికాఘటీతటీ ఘటితరజని। లేఖన పురోహితాహ్వాన [illegible]
ధావనాయాత యాతవదత్పదాతి। వెల్లువొదచెల్లునప్పు [illegible]

గీ. అంతటన్నృపుఁ డంతఃపుర। కాంతలఁ గుంకుమహిమాంబు కస్తూరి [illegible]
వింతగ నలుంగులిడుఁడని। కుంతీనందనులఁ బెండ్లికొడుకులఁ జేసెన్.

సీ. జోడుగఁగూడి ప్రోడగమి చొక్కపడన్ ధవళంబు పైరవిం

బాడిని బాడిరిద్దఱుజపా కుసుమాధర లాధరాధినా
థోడుకళత్రనేత్ర యుగళోత్పలముల్వికసిల్ల వల్లకీ
గాఢవరాళిపై౽ కలకంఠగళోద్య దసద్గళధ్వనిన్.

మ॥ అలరుంబోఁడులుగూడి ధర్మజునకేవజ్జేకాజాణవే
తలయంటం దగుదీవు భీమునితలం ద్రైలంబిడన్నీవు పా
టలగంధీయిటురమ్మ క్రీడిశిరసంటన్ మీరు మాద్రీకుమా
రుల కభ్యంగముసేయుఁడంచు కయినేన్పుల్చాపి రేర్పాటుగన్.

మ॥ అలకల్విప్పి చిటుక్కునం గొసరుడాయంగుక్కినంతం దలన్
గలయన్నూనియ వెట్టుటల్ వలయ నిక్వాణంబు రానంటుటల్
సొలయన్ దువ్వుటలుండఁగా నడుమనాసుభ్రూకర స్పర్శమే
కళయంబెండలయంటుటింతయు నెఱుంగంజాల రప్పాండవుల్.

చ॥ అటకలివెట్టి నొక్కు కుటిలాలక నీలకచావతంసకం
బటకలితాంబువుల్ మణిమయుంబగుతంబుగ వంచెనొర్తు దు
ప్పటమొక హాటకాంగి నునువాటపుఁ జెన్నెఱలంటఁజుట్టె నం
తటఁ దడియొత్తె నొర్తు వనితామణియున్ శిఖపై చెపైఖరిన్.

క॥ వడివేఱువేఱ శిరసులు। గడిగి వెడంగయిరికుంతికాంచిన కొడుకుల్
వెడవింటి జోమమెరవడిఁ। గడిగిన నారాచపంచకంబోయనఁగన్.

సీ॥ అరచుట్టు పైఁగట్టు నపరంజిరెట్టాపు నునుకట్టుఁగనివెన్నుఁడనుకరింప
తీగైన నెలవంకతిరుమణి హిమఘృణిచూచి యమ్మక్కని చొక్కిపడఁగ
సిగమీఁది విరవాది చేర్చుక్కపసగాంచి మరివసంతుఁడు కొంతమనలుకొనఁగ
సొమ్ముల యమరికల్ సారివీక్షించి కలవానిసుతుఁడింత కన్నుచేయ
పాంచజన్య భుజపాణి పంచకంబు । త్యాగలేఖద్రుపంచకం బసమబాణ
బాణపంచక మున్నిద్ర భద్రవేది। పంచకరుచెంచెఁ బాండవపంచకంబు.

వ॥ ఆసమయంబున.

చ॥ నిటలతటిన్ శుభాక్షతలు నిల్పుచుదీవనలిచ్చి యిమ్మహో
త్కటిలకచాశిరోమణికిఁ గొమ్మలు సంపెఁగ నూనెయంటరే
యటకలివెట్టరే జలకమార్చి వడిం దడియొత్తి చిక్కుదీ
ర్చుటలుఁ బసిండికుంచె నెరిసోగలుగన్పడ దిద్దరే నెరుల్.

ఉ॥ పాటలుపాడుచున్ గొనబు పాపటఁ దీర్చి కొప్పమర్చరే
పాటలగంధికిన్ నిటలపట్టికఁ గస్తురిబొట్టుఁబెట్టరే

కాటుకదీర్పరే యొరకగన్పడఁ జెందురుకావిగట్టరే
గాటపు గబ్బిగుబ్బ చనుకట్టులఁ జేర్పరె హారవల్లరుల్.

సీ॥ బాగాయెఁగా కెంపు పాపటబొట్టుతోఁ గొనబుము త్తెపుఁగుచ్చు వనితనాసల
చెలువాయెఁగా జంట చెంగావిరవికతోఁ సరులిచ్చు మకరికా స్తనభరంబు
రంగాయెఁగా రత్నగశనతోఁ గావి చొక్కపుపావడమకూల కటితటంబు
నలువాయెఁగా రణన్మణినూపురములతో నపరంజి మట్టెలా ఘాంఘ్రియుగళి
యమ్మ యిమ్ముద్దుగుమ్మ కేసొమ్ముకింత। నెమ్మయి నలంకరింపనీ నిలువు నూరు
బంటినటువలెనున్నదీ పాండుసూను। పంచకము భాగ్యహారార పడఁతులార.

మ॥ అను చోవృద్ధపురోహితుండొకఁడు డాయంబోయి మీపాటలం
దిసెగల్ మవ్వచుఁ గొప్పఁజెట్టుచుఁ దుదిన్నిందించునీయంచు ము
ట్టసింగారము లేఁది లగ్నమిదిగో డాసెన్ మహోగ్రుండు రా
జునయో నిన్ను నెఱుంగరా కదలుఁడంచుం బండ్లుగీటెన్ వడిన్.

చ॥ బిసరుహలోచనామణిని బెండిలితిన్నియఁ జేర్పనప్పటిన్
ముసుఁగొనరించుఁడీ నొసలిముంజెఱఁ గించుకవంచిపట్టుఁడీ
బిసబిసఁబోక యొయ్యనడపింపుఁడుమంగు మెఱుంగుమెట్టికల్
మసలికనెక్కఁ డెచ్చరిక మచ్చికనిల్పుఁడు భద్రపీఠికన్.

గీ॥ వెలఁదికదలారతికి నెంత వేగిరంబు। క్రొత్తముత్తెంబుల నివాళి యెత్తరాదె
గౌరికల్యాణమునకేమి కంతుఁ గన్నతల్లి ధవళంబు పాడరాదాలతాంగి.

గీ॥ వెలఁది పీటంబు పసపెట్టవేళ లేదె। ధవళమనుమన్న వదనాబ్జధవళమునను
నీవునీవంచు వాఁగ మొగంబేలచూడ। సిగ్గుపడనేల మగవారి చెంతననుచు.

శా॥ నీకేవచ్చు సువాలయుం ధవళ మింతీయల్లొనేరేళ్ళు గా
రీకల్యాణములంచు నింటికడ నేనీతిన్ విజృంభింతువే
వాకేవిచ్చటనంచు నిద్దఱు సతుల్ వాక్యోపవాక్యంబులన్
గాహై ముందలపట్లకుం దొడఁగిరా కల్యాణవేదిస్థలిన్.

ఉ॥ అఘ్యుషలోచనల్ పలుకునప్పుడు విప్రులు హోమవేళ మీ
రొఘ్యులరందు తెందు సమిధోత్కరమీయవధాని బ్రహ్మయీ
యర్ఘ్యములోన యాపనసయన్న వశిష్ఠులు మీరు శ్రౌతమం
దఘ్యరెయంచుఁ బంచుకొనిరందఱు వేల్పుచు ద్రవ్యదక్షిణల్.

క॥ మిహిరాసిత గురుబుధకవి। మహికాంశుక రాహుకేతు మహిసుతులనుచున్
గ్రహియించెన్ ధనము నవ। గ్రహనెపమున విప్రరాజిరాజులచేతన్.

ఉ॥ మంగళసూత్రమంగ గరిమంగళలంగను సర్వమంగళా
పాంగ నటద్ఘృణాఖనికి నంగనకున్ గళసీమఁ గట్టెరా
ట్పుంగవచక్రవర్తి విధుపూర్ణముఖీకుచకుంభ పాతశా
తాంగ భవాసిభాసి నఖరాంకురముల్ గిలిగింతగొల్పఁగన్.

మ॥ కులుకుందోరపు గబ్బిగుబ్బ చనుముక్కుల్ నిక్కిచొక్కంప్రకం
చుళి నొక్కింతవకావకల్ గొలుప మించుల్ గ్రమ్మ దోర్మూల ని
ర్మలశోభల్ భుజభూషలం జికిలిదోమం బొన్నమత్పాంజలిం
దలఁబ్రాలొల్వసెఁ దలోదరీమణి పృథాతామ్రాధరాసూతికిన్.

గీ॥ ధన్యకన్యక ద్రుపదుండు ధారవోయ। ధర్మతనయుని వెనుక నాధౌమ్యుఁడంత
నింతిఁ బాణిగ్రహణము చేయించెనటుల। కడమ నల్గురిచే యథాక్రమముగాఁగ.

మ॥ ద్విపముల్ నూఱురథంబులట్లు హయముల్ వెయ్యేసి దాసీమణుల్
చపలాత్ముల్ పదివేవురుం గనకచంచన్మంచకాంచనన్మణీ
తపనీయాభరణంబు లెన్నియయినన్ ద్రవ్యం బపారంబుగాఁ
గృప నొక్కొక్కరికన్ని సాక్షిగ నొసంగెన్ మామ యల్లుండ్రకున్.

మ॥ ఘన పాకాన్నము గన్నవారలకిడన్ గన్నారె రూకన్న నా
కును బోకన్న నొఁకన్న మున్నిటులు గోకొమ్మన్నచో టున్నదా
మనప్రాకెన్న చెలంగెఁ గీర్తిలతికల్ పాకారిలోకంబు వెం
టనె ప్రాఁకెన్నయమొప్పనంచు నరులాడంజొచ్చి రిచ్ఛాగతిన్.

గీ॥ నాగవల్లి మించె నానామసీషి పున్నాగసేల్లి తేచ్చ బాగుదీర్చి
త్యాగమెల్లియనుచుఁ దక్కువారలొసంగు। నాగవల్లిసూత్రమే గణింప.

~~గీ॥ ఏగుఁ~~బెండ్లినాఁడహీనకాహళ శంఖ। పటహవాద్యపద్యబాణవిద్య
భోరుకలఁగె భూనభోభాగమారేయి। పట్టపగలుచేసెఁ బంజులెల్ల.

ఉ॥ విందులకెల్ల నేఁడిచట విందనినన్ సచివుల్ పురోహితుల్
గొందలు బజ్జిపచ్చడులు గూరలు చారులు పిండివంట లె
ల్లం దగఁ దెచ్చిరైందవ శిలాకులతుందిల పాకమందిరా
ళింద బహిర్మహీ రచిత లేఖ మణీఖచితాగ్రవేదికన్.

క॥ వంటయొకించుక చేయుం।డంటల్వెన్నారొ లేదొ యచటిసువారం
బింటికలకంతు లాకగదె। యంటనె కావించి రీశ్వరాయుతమునకున్.

మ॥ పిలువంబోయిన యంగజాలతరువుల్ బీరమ్ములున్ దొమ్మ లె
క్కుల పూఁతల్ గనిపింత యెత్తుబురుసాకుళ్ళాయ లందంపుఁ జే

పులగందం బిరచట్టుకుంకుములు కస్తూల్ హత్తి గేహాల్పభో
జులునై యొప్పెలభోజనంబులకు రాజుల్ వచ్చి రచ్చోటికిన్.

క॥ కంచన కరుజెంచిరి తల। కుందగు దోవతులు పట్టుకోకలు వెంటం
గొంపఋపిల్లలు జతగా। నాందోళికలంబురోహితామాత్యవరుల్.

మ॥ బుచుతల్ పెద్దలు వీజనంబులును జెంబుల్ గొప్ప దొప్పాకులున్
నిడియందంబులచొప్పయీనెలొకయింతే ప్రొద్దు పోకుండ నాఁ
గడు వీరల్వాలెఁ బెట్టరాదనుటలుం గన్పట్టఁగా నూరగా
మిడిబాపల్చనుదెంచరా ద్రుపదభూమీభర్త యిట్లేరఁగన్.

క॥ తెప్పలుగా దొప్పలుమరి। దొప్పలకుం దగినయాకు తుదినాకులకుం
జెప్పనగు పసిఁడిచెంబులు। నప్పార్థివుఁడేర్పరించె నయ్యెడ నెడకున్.

క॥ కడలేనివెడలుపెంతే। నిడివియు నగ్రముల తగులు నిగనిగలిగురుం
గడిమిగల యనఁటియాకుల। యెడఁ జూచినఁగడుపునిండదే భోక్తలకున్.

ఉ॥ ఇక్కడఁ గూరుచుండుటలకీరలెపెద్దలు లేచిరంపు మీ
రొక్కరు వంటశాలకుపు యోగ్యము మీకది లేమకేమి యూ
మక్కలి పీటమీదియది మూర్ఖుల చోటటిటు మేలటంచు స
ద్వాక్కుల నక్కులాధికుల వైదికులందగు చోట నుంచినన్.

ఉ॥ వడ్డనఁ జూపిరంత చెలువల్ తెలియోగిర మొల్చు పప్పు మెం
డొడ్డిన కూరగాయ ఘృతముక్కెర చక్కెర తేనెలడ్డువా
లిడ్డన నానవాలు చలియించని తైరులు మోరుమేరుపై
గిడ్డివలంబిరోయనఁగ గేస్తులకబ్బె సమస్తభాగ్యముల్.

క॥ చేతమెతుకంటు కుండన్। శీతాభోగముల వారిచిన యోగిరమా
రా తుమ్మిపూల తెలుపా। హా తావియయారె వేఁడియని వేఁడిరొగిన్.

క॥ గేస్తులకుఁ బసిఁడిగిన్నెల। కస్తూరియనంగ వెంత కర్పూరంబే
శస్తమన వాసికెక్కిన। నిస్తులసద్యోఘృతంబు నెలఁతుకవంచెన్.

క॥ ధూర్తులు దిజ్ఞాన్మరీచమ। వార్తకమటంచు మరీచవర్ణన గనుచున్
గీర్తించిరి తొడిమన్ధి। గ్వార్తాకము వృంతకమని వంకాయఁదగన్.

గీ॥ ఉప్పుపులుసుఁబట్టి యొక్కింతమిరియంబు। ముట్టితిరుగఁబోఁత చుట్టినట్టి
నేతవేఁచినట్టి నిడుపుఁ గాకరకాయ। వరుసనిడియె నొక్క వంటలక్క.

క॥ ఉడికినపిమ్మట మిరియము। పొడి బెల్లము చల్లి యుద్దుపొడి రాలిచి నే
తిడి నెఱ్ఱఁగ వేఁచిన వేఁపుడుఁ గంద మిళిందవేణి పొంటుగనిడియెన్.

క॥ ఇడఁదగిన పులుసుకూరియము। గుడుముంగల వేఁడివేఁడి గుమ్మడితునకల్
బెడిదంపురసము గూడఁగఁ బడఁతుక వడ్డించెనొకతె బడలిక దీఱన్.

క॥ ముట్టిన దెమ్మట్టి రుచియును। బట్టిన దేపట్టి ముల్లువడక పడంతుల్
గట్టి మిటారులు బంగరు। చట్టులవడ్డించి రెట్టి జగజెట్టులనన్.

ఉ॥ ఎందఱు బోనకత్తెలు మహిందలచూపరు మందయానలా
యందెల మ్రోఁతలానగవులా పిఱుఁదంటిన కీలుగంటులా
కుందనపుం దనూలతల క్రొందళుకుం దొలుకారుమించులా
యిందుకళాకలాపుఁ డొకయింతగనన్వడదాఁకి చొక్కఁడే.

శా॥ వక్కాణింపఁగరాని వీజనభస్త్రాచయయంత్రాంబుభృ
ద్దిక్కేలద్ఘట కోటి నిండుమణివేదీ వాలు కావాలతన్
మక్కాచెంబులఁ జల్లఁజేయ వడిగండ్లంబోలు సౌరభ్య స
మ్యక్కద్వీపవతీజలంబు జనమోహో యంచుఁ ద్రావెందమిన్.

గీ॥ ఓర్పుగలవారలామీఁద దర్పితారి। యోర్పుగలవారు రాజకందర్పులార
యోర్పు గాపింపరాదె యీ యూర్పులకును। నేర్పుతోనంచుఁబంతులుతూర్పుష

సీ॥ అమృతోష్ణపక్వతావ్యక్తంబు భుక్తంబు గ్రామాంతరాపణాగతము ఘృతము
పవమానసఖముఖా పాకంబు శాకంబు లసదామ్లలవణ నీరసము రసము
ప్రోద్ధూత శర్కరారూపంబు పూపంబు విగళితమాధుర్య నగరి సిగరి
యంబుగోఘస్య ఖిన్నంబు క్షీరాన్నంబు హతశుచి రుచిపాలు నానవాలు
చారులేకావు ఒజ్జిపచ్చళ్ళతీరు। పేరుకోకున్న యీతైరునీరుమోరు
లెటుల భుజియించెదరటంచుఁగృపదలిర్ప। ద్రుపద నృపదర్పకుండప్పుడుపచరిం

క॥ బుధులరుదా ద్రుపదాధిప। మధుర శరచ్చంద్రికా సమధిగతదీధి
త్యధరీకృత చణమాహిష। దధికలశోదధికిఁ గలశతనుభవులగుటల్.

క॥ వడపిండియు మామెనమూ। రెడుగాయయు నల్లమున్ మిరియపుగ్గాయల్
కడసుండఁగఁ దొక్కుడు మా।మిడి కాయయునూరుఁబిండ్లు మెచ్చిరలంతుల్.

క॥ అజ్జనములు లవణైలాం। చజ్జృంభము మిళితజంభ సంధిన్నగహ్వా
త్వజ్జాంభము గుంభితరం। గజ్జంభము నీరుమజ్జిగం గొనియాడెన్.

క॥ ఉప్పూరఁగాయ వడియం। బప్పడముం బారుఁగూరలలన్నము ఘృతమున్
బప్పుం బాయసముం బా। లప్పాలున్ దధియుఁ దక్రమాననిరథెపుల్.

శా॥ ఓరస్బెట్టిన యప్పళాలు కడలందొప్పారు నేద్దొప్పలున్
దోరన్ వట్టిన చంద్రఖండములు దొంతుల్గన్న పెన్నప్పముల్

ఘారల్గట్టిన పట్టుతేనె పఱదల్ దార్కొన్న క్షీరాన్నముల్
మేరల్పట్టిన గట్టితై రులివిసుమ్మీ భోక్తృపంత్త్యుక్తముల్.

సీ. ఒకట్రేలఁజివిచూచి యోరఁద్రోచిన బజ్జి యాఘ్రాణమునఁజేర్చు నాడ్రమ్ఛలము
[illegible]డ్డన నేతనద్దిరిప్పిన దొప్పపైచప్పరింతల పనసతొనలు
[illegible]క్కఁ బొరలించి చాలించు రసదాళ్ళు కడద్రుంచియుంచిన కమ్మవడియు
మీఁదిమీఁగడమాత్రమే గ్రహించిన దధి యంటిపైబన కలవంటకములు
కొఱికిపిడిచిన యూర్గాయకొంతనాల్క । నూపిపడపైచు జున్నులుమూతిముట్టి
మీటుపర్ణపుటీతక్రమే ఘటిల్లె। భోజనాంతానమత్క్షిభాజనములు.

క. చేతులకిడు నూతనకల। శీతలకేతక సుగంధిశీతలజలముల్
భూతలమున దొరుకుట యొ।ట్లీతల సింహాసనస్థహిత సేవనకున్.

క॥ పొంకముగ నతఁడు నృపమీ।నాంకులకంకురితఘుమఘుమామోదహిమై
ణాంక మృగీమదపేషిత। కుంకుమ పంకంబు గాజుఁగోరల నొసఁగెన్.

క. అగుణమణి యొక్కనికిడు। బాగాలేచాలు బహుళపరిణయములకున్
బాగైన వలువలొకనివి । భోగింపఁగ సీమకేఁడ్లుపూఁడ్లకుఁజాలున్.

శా॥ గవ్యాపార కృపాకృపాణహత రక్షఃకుక్షిదోరంగ రం
గవ్యాపార పరాపరాశర నిరీక్షాహృష్టభాచక్ర చ
క్రవ్యాఘాతమురామురక్ష్యమిత రాగస్థాపనాదక్ష ద
క్షవ్యాళక్షతి తార్క్ష్యదేవనుత రక్షాదీక్ష దీక్షానిధీ.

క॥ కస్తూరిరాయకౌస్తుభ। వస్తూరీకృత శరీరవైభవభావ భ
వ్యస్తవనభవన నవనీ। తస్తేయవిధేయ సంతతస్మేరముఖా.

ఉత్సాహము॥ మిత్రజాంబవద్విదర్భమేదినీశ్వరాది స
త్పుత్రికాభుజాగృహీత భోగ్యనాగవల్లికా
చిత్రవర్ణతాళవృంత చేలఖండ చామర
ద్విత్ర పంచషాఖ్యముఖ్య వీక్షణీయలక్షణా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనమద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసన
గత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌ
మపౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి నామ
ప్రణీతంబైనపాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వా

పాంచాలీపరిణయము.

పంచమాశ్వాసము.

క॥ శ్రీరమణీమణిధారీ। ధారీధవసుత రథాంగతటభిన్నారీ
నారీశృంఖలపంగు శౌరీహిత గాంగలహరి శ్రీరంగహరీ.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

గీ॥ ఏగుఁబెండ్లినాఁడె హితబంధుసమ్మతిఁ। బెండ్లికూఁతు మొదటిపెండ్లికొడుకుఁ
గూర్తుఁ మంచు ద్రుపద కుంభినీభర్త దంపతుల కేర్పరించెఁ బడకయిల్లు.

మ॥ తనయత్యంత నిశాంతశేఖరము చెంతం దండ్రి బాల్యంబునన్
దనకర్పించిన దర్పకప్రముఖ చిత్రస్తంభ విభ్రాజి భో
జనశాలాంగణ పాకమజ్జన మహాశయ్యా గృహోపవ్యూహ నూ
తన కృత్కేతన రాట్సురాతన మణీధామాంతరాళంబునన్.

మ॥ నెలరాటాకుమిటారి చిత్తరువు కన్నెల్ సన్నసున్నంపుఁ ది
న్నెలు జేజేదొరరాతిగోడ కడవన్నెల్లోవఁ జెంగావి వ
న్నెలు పూఁగైదువు వన్నెరాయ పనిచిన్నెల్ గచ్చుమేల్మచ్చులన్
బెళకం జాలిన కేళిధామమటఁ జూపెన్ మామ జామాతకున్.

క॥ మంచి ముహూర్తంబిది నన। పాంచాలిం దోడి తెండు పతి కడకని మ
మ్మంచెన్ ద్రుపదక్షితిపతి। యంచుఁ బురోహితులు దేవికయ్యెడఁ దెలుపన్.

క॥ కొప్పువిరిదండ దవిలిన। దుప్పటి వలెవాటుతోడఁ దొయ్యలి కైదం
డొప్పఁ దమతోడ నూఁతపు। జొప్పలతో నప్పుడింతి సొంపుగ వెడలెన్.

। సుదతి యొడ్డాణమే దట్టి చుట్టుగాఁగ। రాలయుంగరముల చాలె తాయెతుగాఁగ
మంచియరగంధపొడి మేనిమట్టిగాఁగ। జత్తజభుజాభుజికి జగజెట్టివోలె.
కట్టుకంబమునకుఁ గరివోలె దాదుల। బలిమి నరుగు దెంచి పడకయింటి
కడపదన్ని యవల నడుగింత యిడదాయె। నాతిమొనకు డాయ భీతి గాదె.

ఉ॥ పట్టుతలాడయున్ హాళఁదిపచ్చనునుం బళపెంద్ర గోపపుం
బట్టుకురాడమం దొగరుబట్టియుఁ దెల్లనిచల్వయుం బనుల్
వెట్టినకట్టుతో బటువుబిళ్లలు దంతపుఁగోళ్ళ గ్రచ్చు క్రొం
బట్టెలుగన్న యా నృపతి మంచముపై సతులుం బరచ్చెలిన్.
అలకల్గొని ఖీతిత్రపల లంతికవునుబట్టి సకియలటునిటు దివియన్
నిలుచుండఁ గూరుచుండం। గలకంఠికిఁ బట్టెనొక్క గడియ కడంకన్.

క. ఓరమోమొంది చక్కఁగానుండుమన్న। నమ్రశిరసొందిచూడ్కిలోనానయంది
సరసఁగూర్చుండి బాగాలాసంగి రెండు।మడుపు లీరాదె భర్తతుందుడుకుదీఱ.

ఉ. వీడియమిచ్చినీవు నొకవీడెము గొమ్మనికాంతుఁడింత ప
య్యాడ గరుక్కనంగొంటికి యాకధరంబున నందియిచ్చుచో
వీడకపంటనొక్కి పెదవిన్నునుఁగెంపొదవింప కయ్యయో
వ్రీడకుఁ బాలువడ్డవెడవిల్తుఁడవు శాంతుఁడవే తలోదరీ.

ఉ. నీచలమే ఫలించెఁగద నీవఁట నీరమణుండఁటమ్మ కొ
మ్మాచిరసౌఖ్యముల్ గనుఁడుమక్కువ నొక్కటిమీరు వేఱుమే
మే చెలిపోయివచ్చెదము మీకవుఁగిళ్ళ సుఖించువేళలన్
మాచెలువల్ గదాయనుచు మమ్ముఁదలంపుఁడు దంపతుల్ తుదిన్.

క. గారామునఁ బెరిగిన శృం।గారాంబుధిగాని గడుసుగాదొకనాఁడు
న్నేరుపులగానిఁబెట్టెదు। సూరాసుతచూడ సూన సుకుమారసుమీ.

క. కొమ్మలు లేరా బంగరు। బొమ్మసుమీ రాచయిండ్లఁబుట్టుదురో యీ
యమ్మబలెఁ గన్యకార। త్నమ్ములు మీపూర్వజన్మతపమెట్టిదియో.

క. మీభాగ్యంబున దొరికెన్। సౌభాగ్యనిధానమైన జవ్వని పాంచా
లీభామభవజ్జనక। త్ర్యాభరణఫలాప్తి కిదియె కారణముసుమీ.

ఉ. ఓయమృతాంశువంశనిధి యున్నసతుల్ వలెఁగా దొకింతయుం
జేయుటెఱుంగదూడిగము చెప్పినపనుల్ గొనుఁడింక నింతమం
కీయమనేర్పు నేరముల కెగ్గుగఁజూడకుఁడంచుఁ జేతిలోఁ
జేయిడి యప్పగించి యలచెల్వలువెల్వడిరిల్లు బల్విడిన్.

ఉ. పట్టఁగనీదు చన్నుఁగవ పాణితలంబిడ నీదుకొప్పుపై
ముట్టఁగనీదు మేను పలుమోపఁగ నీదధరోష్ఠ మాకులం
జుట్టదు చూడ దాడదొకసుద్దియు గుండియ గూడుపట్టి నాఁ
డెట్టుభరించినాఁడొ హృదయేశ్వరుఁ డవ్వలరాహశాహళిన్.

ఉ. పైఁటకులాగులాడి కటిపై ఘటియించిన చేవిదల్పులన్
బాటిలినీవి కై పెనఁగి పైఁబడి చేతులతట్టిపేఁతల
న్మీటుగ నాటఁబట్టు బలిమింగనమిం దగదొట్టిజెట్టిపో
రాటములాయె నాయనకొయారి యెడాటములన్ హుటాహుటిన్.

క. అక్కలభాషిణిఁగొమ్మని। వక్కలుచేనిచ్చినపుడ వలపేఁదు వడిన్
ప్రక్కలుగఁగొట్టెబిట్టుగ। నక్కరుసంపనుని డెంపమరవింపగదన్.

క. కన్నెకొనగోరఁజీరిచి । సున్నంబిడి మడిచియిచ్చుచుట్టుల వీడెం
బన్నిదినంబులకన్నన్ । గొన్నిచవుల్ హెచ్చుచూపెఁ గువలయపతికిన్.

క. చక్కెరయొకపరి సొకతటి । నుక్కెర యొకసారి తేనె యొకమాటమృతం
బక్కరవాణి వాతెఱ । సొక్కినతఱిఁ జక్కఁబతికి నూరెసి రుచుల్.

ఉ. సందొకయింతయీని బిగిసందిటఁగ్రుచ్చి ప్రవీణపాణిచే
నంది ముఖాముఖిన్ సఖిసుధాధరముం గబళించి పీల్చి తే
నెందగఁగ్రోలి కెంపునిచి నిద్దపుగంటి రచించి చీ
ల్చెందుదినజ్జునజ్జుగను జేసి నిజేశుఁడవార్యవాంఛికన్.

ఉ. వాచవి చూచిచూచి సతివాతెఱ చన్గవపట్టిపట్టియున్
మాచతురత్వమింక వెడమాటగుఁగాక యనంగఁబోక కా
లోచితకార్యమెంచక నవోఢగదాయనఁగూడ కెంతయున్
వాచిన వానిరీతి రతి నాఁడు హళాహళిచేసెవాసికన్.

చ. గళరవభేదముల్ గఱపి కౌఁగిటిపట్లు బిగింబెనంగుటల్
దెలిపి సుసీత్కృతి ప్రకృతిదిద్ది కళిపెళులింతనేర్పి ని
స్తులనఖరద్విజక్షతము సొంపెలిఁగించి యపారపున్ రతుల్
పలుమరు శిక్షచెప్పి పతి ప్రౌఢనుజేసె నవోఢనంగనన్,

చ. అలయిక యింతలేక పతినంటి పెనంగెడుచోట జెట్టియై
పెళుకుదలిర్పఁగా నధరబింబము చించెడు బోటఁజిల్కయై
గళరవభేదముల్ దెలుపు గట్టితనంబునఁ బావురంబునై
కళలఁగలంపనేర్చెఁ గలకంఠిరతిప్రకృతి ప్రవీణయై.

ఉ. కమ్మనియూర్పుగాడ్పు చలకమ్రకుచమ్ముల పూఁతయూతఁగా
నెమ్మొయి ఘర్మముల్ పొలుప నిద్దపుఁజెక్కులతేట నవ్వులం
పమ్మునజాఱిజాఱు వగసందెడు క్రొవ్వెద క్రొవ్విరుల్ సహా
యమ్ముగ నేదదేర్పఁబతి హాయనియెన్ సతిసల్పఁగారతిన్.

గీ. నటదురోజంబు నిటల సంఘటితకచము । పర్యటద్వల్లతాటంక పాటవంబు
కటితటీస్రమటత్కాంచికాకలాప । ముపరిరతమిచ్చుఁగా సౌఖ్యమపరిమితము

ఉ. చొక్కపుప్రసూనశయ్య రతిసోలియుఁ జాలుఁజుమీయనంగఁబోఁ
డిక్కమలాక్షినిట్టెరమియించెదనంచుఁ దలంచునాథుఁడా
జక్కవగుబ్బలాడి యరజాఱిన కొప్పుపిసాళిచూపులుం
జక్కెరమోవితోఁ గళలు చల్లెడు మోమెటువంటిదో గదా.

సీ. కసరుచో బలిమి కాటనిఁబోవు మోవితో గురుకచాకచి నొగుల్ కురులతోడ
కబళించి విడిచిన గళ్లపాలికతోడఁ బెనఁకువవసివాడు తనువుతోడ
చుంబనక్రియమీఁదు చూచుముంగరతోడఁ జేపట్లమీఁజేతి చీరతోడ
రమ్యముష్టాముష్టి రాలుగాజులతోడఁ బైకొన్నరతితొట్రుపాటుతోడ
నింతకటిమోపి కడమకో కెడమచంకఁ । బెట్టిధమ్మిల్లమొకచేతఁబట్టి నొసఁ[illegible]
కేలఁ గీలించిన పసిండిగిండితోడ । విభునితోఁగూడి పడకయిల్ వెడలె నొకతె

క. వెడలి సతిరతిఁ బెనంగిన । బడలిక నిట్టూర్పు తొట్రుపాటును జనుగో
రడి మోవికాటు చిమచిమ । జడిచెమట నటింపఁ జూపె సాహసగతుల్.

ఉ. జాణభుజారి భూనటదపారకృపారహితాజి ఖిన్నతన్
ద్రాణయొకింత లేక నడతక్కువతోఁ జనుమోఁతతో గళ
ద్వేణిభరంబుతో నపుడు వెన్నెలబైటికి వచ్చినన్ జగ
త్ప్రాణను కూర్మికోడలికిఁ బ్రాణము దెచ్చె గతిప్రవీణతన్.

ఉ. కూర్చిన మైకదంబములు కొన్నిగరంచితిఁ గాని క్రమ్మఱన్
గూర్పఁగ నేరనైతి ననుఁగూడిన గాడ్పుగరంగి వీఁగురా
కూర్చిన డెందమున్ దిరుగఁగూర్చఁగదా రతికన్న చింతనో
యేర్చినమిన్నవంటి తరలేక్షణమై చెమటల్ నశించుటల్.

క. ఈపగిదిఁ గడమనల్లురు । ద్రౌపదితోఁ గ్రీడఁగనుచుఁ దమసంకేత
వ్యాపారనైపుణక్రమ । మోపాతవశించిరొక్కయేఁడ వీవ్వటన్.

గీ. తరికి వానలు గురిసె భూతలము పండెఁ । బరచమూజారచోరాగ్ని భయము [illegible]
ధర్మమెంతయు నాల్గుపాదముల నడిచె । ధర్మరాణ్ముఖ్యులవ్వీటఁ దనరుచున్న.

శా. ఈతీరంతయుఁ జారులెంతయుఁ గరంబేపారఁగాఁ జెప్పినన్
జేతోమోదము దక్కి యక్కురుకులశ్రేష్ఠుండు దుర్యోధనుం
డైతే నేమి పృథాతనూభవ వివాహాదుల్ విన న్వచ్చునా
క్షాతిశ్చేవనలేనకిమ్మనుచుఁ జిన్నంబోయి యున్నంతటన్.

సీ. కౌంతేయుల జయించు టెంతనియనెఁ గర్ణుఁడనుచితంబనియాడె నాఁ[illegible]
డిదియేటిమాటనియెను దుస్ససేనుండు పట్టితెత్తమటంచుఁ బలి[illegible]
యర్ధరాజ్యము సంగుఁడనియెను విదురుండు కార్యమూననియె [illegible]
డర్జును గెల్వరాదనియె ద్రోణాచార్యుఁడుభయు నెయిఁగుడురనియె [illegible]
ద్రుపదుఁ బరిమార్తమనియెను ద్రోణసుతుఁడు
సౌమ్యుదినఁ బ్రాప్తులనఁ జూచ్చె సోమదత్తుఁ

డవును విదురునిఁబంపి పాండవులనిటకు
సరగఁ బిలిపింపుఁడనివల్కె సంజయుండు.

క. దుర్యోధనుఁడపుడిట్లను । దుర్యోచనలింతయేల దుష్టాత్మకులన్
గార్యముగాదిటఁజేర్చుట। పర్యాదుల్ సాదులెట్లు మఱిదాయాదుల్.

క. దాయాబోయాయనఁగా । మాయాపాయోద్ధతులు కుమార్గులు హితమే
ధాయుక్తులబలెనుందురు। దాయాదులువేళవచ్చుదాఁక సహిష్ణుల్.

క. కుడిచినయింటికిరెండె । ప్పుడు దలఁతురనంగవలదు భూతలమెఱుఁగున్
గుడినుండిదె గుడిత్రోళ్ళె । కుక్కుడుగాఁగోయుట సగోత్రగుణములుసుమ్మీ.

క. ఏయెడమదినెరపరికం । బైయుండినఁ గార్యమొప్పదమరించుటకున్
డాయుచు రోయుచుఁజేసిన । నాయంబగుసఖ్యభోజనంబులు ధాత్రిన్.

క. దాయాదులు మాయాసము । దాయాదులువచనమధురతామిష సకలా
దాయాదులు కలహామం । దాయాదులుధరణియెఱుఁగదా యాదుడుకుల్.

గీ. అయిననేమాయె నేమాయనైననేమి । యంతలేదంద్రుగాకొక్కచెంతనంచు
విదురుఁదోడ్తొంచురమ్మన్నవేగనతఁడు। ద్రుపదపురిఁజేరిపాండుపుత్రులనుగాంచి.

మ. ధృతరాష్ట్రుండు సుయోధనుండు మిముఁదోడ్తెమ్మంచు పమ్మంపిరే
గతిఁ బాంచాలునియింటబాములఁ బడన్ గర్తవ్యమానేఁడు మీ
పితృరాజ్యంబు సగంబుగొమ్మని సమర్పించంగ నూహించిరే
రతివేగంబున రండటంచు విదురుండాడన్ మహోత్సాహులై.

ఉ. పెట్టెలుపెట్టుఁడి క్కరటిబృందముమీఁదను బట్టుటెక్కెముల్
గట్టుఁడు యోధయూధముఃకున్ జగముస్తైయిదేర్పరింపుఁ డా
రట్టతురంగ ఘట్టములరాజులకెల్లను బల్లకట్టుఁ డి
ప్పట్టణమందెరాణువకు బత్తెమువేయుఁ డటంచుఁబల్కుచున్.

ఉ. పైనముసైరి పాండునరపాలతనూజులు యజ్ఞసేన భూ
జానియనుజ్ఞ నశ్వములుసాఁగె రథప్రకరంబు వెళ్ళె మ
స్తేనుఁగుతండముల్ గదలె నేగెభటచ్ఛట బోనపుట్టికల్
మైనపుఁజీరపెట్టియలుమంకెనగిత్తలుగాంచె నెన్నడల్.

గీ. పడుచునంపుమన్న పలుకుచేఁజెవిగ్రాఁగె। గుండెపగిలె దిగులునిండెమిగులఁ
గలఁగె డెందమేఱుగాఁబాఱె కన్నీరు । కన్నతల్లినెనరుగాననయ్యె.

గీ. ఇల్లటంపుమాటకేపాటివాఁడైన । లేఁతరాచబిడ్డలేకపోయె
రాజయోస్వయంవరంబేల చాటించె। వెలఁదిపెండ్లికేమివేగిరంబు.

ఉ. ఎక్కడఁబుట్టె నిక్కలికి యెవ్వరుచన్నిడి రెత్తి పెంచఁగా
నెక్కడమక్కువం బెరిగె యెవ్వరిపాల్ తుదిచేరెఁ జెంతగా
దక్కటదూరదేశమున కంపకమాయని కన్నతండ్రి తా
మ్రొక్కెఁదలంచినం గడుపుచుమ్మలుచుట్టెడి నేమిసేయుదున్.

శా. ఆఁడుంగాన్పనుగంటకన్న సతిగాఁడా ప్రేలాటయేమేలు నూ
ఱేఁడుల్పెంచినఁ గూఁతురేమి సతమాయీవియ్యముల్ కోడలిన్
గాఁడంబల్కినఁ దాఁళిగావలసెఁ గాఁ గాఁగాని యిట్లాడికల్
నేఁడీతండ్రియుఁ దల్లివంగడముగానీ పంచుకోనాయెఁగా.

సీ. పాంచాలిపాంచాలి పరిణయేచ్ఛలనున్న లంచాన దలఁగడిగించ నెవ్వ
రెవ్వారాఁకొన్నచో నింటియక్కల నొక్కకొలికికిఁ దేఁదాళుకొనెడువారు
తెల్లవాఱకమున్నె పల్లెరంబిడి ముఖప్రక్షాళనాదరసూక్తి సలుపనెవ్వ
రెవ్వరు ప్రాల్మాలిపవ్వళించినలేపి కన్నులుదుడిచి యాఁకటికినరయ
రచ్చ సేయంగవచ్చునోయిచ్చవచ్చు। నత్తవచుఁ జూడఁగూడునో యొకటికొకటి
యొసఁగఁబోసఁగునో మునుకరాదో పరులకుఁ।బుట్టినిల్వాలె నత్తయిల్లెట్టులగును.

ఉ. కాంతలు ధర్మరాణ్ముఖులుగా బలుగామిడిగాని యత్తగా
కుంతియు నాఁటినాఁటి కిదిగో పిలిపించెదనంటినా యహో
యింతలనంతలం బరులయిండ్ల కన్యల ధన్యలన్ జన
న్యంతిక సంచరంతికల నమ్మలఁజూచి భరింపశక్యమే.

వ. అని వితర్కించి యక్కించి దవలగ్ననవలోకించి మిగుల వగలఁదగులుట గ
దిగులుపడవలదని వలుదక్రొవ్వెదదువ్వి యవ్వికచనయనచకచకలు చేర్చుచేరు
క్కఁ జక్కంజెక్కి చెక్కుటి కన్నీటిచా లింతికొనగోరఁ జాఱమీటి మీఁ
గాదని తొంటిదిగెంటించితాఁ బెట్టిన గట్టి ముక్కరపట్టికింబెట్టి కట్టాణి వ
యంపుఁ గుత్తికంటుచేనంటిచూచి చూచుకంబుల పోఁటునంబాటిల్లు
పంక నిచయాంక కుచయాయి శిథిలాంబరంబు సవరగా సవరించి
నివిరి యరవిరిచఁదంపుటుదిరి యందంపు సంపంగి విరితండంపుదండ
లాకపూఁటనె వదలయ్యెనని త్రిప్పిత్రిప్పి యరసి కరశాఖాంగుళీయక
ణులం బోఁడిమిచేసి పాణితలరేఖ లీక్షించి కన్నుల నొత్తుకొని
పాక్కలి ముద్దుగొని మిక్కిలి సద్దుగనిన సిద్ధంపు మొలనూలి చిఱు
చిక్కుదీర్చి చెంగావి చేలసెరుక మీఁగాళ్లంగూర్చి పట్టిమట్టియలు
నార్చు కోరికలత్తుక చిత్తంబు పెల్లగింపఁ దనూవల్లి కౌఁగిటనల్లియల్లిబిల్లి

యామతల్లికిఁ దల్లియిట్లనియె.

మ. ఎదవోఁ జూచెదవో సుదంతికిఁ బాలంతీక్షాంతి యొప్పించఁ జే
స్పుదువే నీచదువేలయెంచవు చవుల్ పుట్టింప నీపుట్టిని
ల్లిదె రేఁపే పిలిపించెదం జెదరనీకేలమ్మ హేమున్న యీ
పదివేలేండ్లకు నేమిటంగడమయౌ పర్వేందు బింబాననా.

శా. నీపైంతీ్రడయె తండ్రికన్నకటులన్ నీమీఁదిదే దృష్టి నా
కాపంచాసుబు నీవెసుమ్ము గొఱవంకల్ పెంపుడుం జిల్కలున్
నీపల్కుల్ ప్రకటింపఁగా మఱపు గందేమాదృశుల్ రేపె యీ
దీపావళ్యభిధోత్సవంబునకె తోడ్తేఁ బంచెదం దొయ్యలీ.

ఉ. చిత్తమెఱింగి భర్తలకు సేవలుసేయుట ధర్మమమ్మ లో
కోత్తర యత్తగారి కెదురుత్తరమెత్తకుమమ్మ యమ్మరో
యెత్తకు వంచినట్టి తలయియ్యమ తొయ్యలులందు నంతయ
త్యుత్తమరాలు పేలనఁగనుండుట భూషణమమ్మ కోమలీ.

క. కలవారిపడుచుననుచున్ । దెలిపెదు నూనడశచేత దీనులఁ జతురీ
వులు గొంచెమిడినఁ బదివేల్ । ఫలియించె నటంచు గానిపదరెదుసుమ్మీ.

క. వింటేయసితనయన్ వా । ల్గంటిం బంపుటకుఁ దల్లి కడు వెలవెలనై
యుంటకు డగ్గుత్తికతోఁ । గంటం దడిపెట్టె రింటఁగల కలకంఠుల్.

ఉ. సోదరిమాఱు నీకలత లోదరి నీదరి దాపె యీపెకున్
జూదరిగాదు సాదు ననుఁ జూచినయట్లనె చూడుపోడ్మి యీ
దాదికొమార్తె యూయమ నదల్పకుమీయని యాడిగానకున్
హైదలిపిండునిచ్చి నటఁ బంపుటకున్ జనయిత్రి పుత్రికిన్.

క. ఆవేళఁ బురము పాండుమ । హీవల్లభసుతులు వెడలి రేవురు శంఖా
రావములు నిగుడ రింఖా । వ్యావల్గద్వాహ మోహనా రోహణులై.

గీ. అరుగుదెంచిన వృత్తాంత మాంబికేయుఁ । డెఱిఁగి దుశ్శాసనాదుల నెదురుపంప
వాహనవ్యూహ సకలసన్నాహ మహిమఁ । గరిపురికి వచ్చి రక్కుంతికన్నసుతులు.

సీ. హీనవృత్తికిఁ జిత్తమింత యొగ్గఁడుగాని సత్యసంధత హరిశ్చంద్రుఁడితఁడు
హాలాహరణహేల నావహిల్లఁడుగాని బాహాపటిమ బలభద్రుఁడితఁడు
మత్తారిహతికి సామగ్రిగోరఁడుగాని వింటినేర్పునకు ముక్కంటియితఁడు
బడబోదరంబునఁబడి వెళ్లఁడనికాని వాజినెక్కుటకు రేవంతుఁడితఁడు
పాలుముచ్చిలుటకుఁ జాలుపడఁడుగాని । ధేనుసంరక్షణకు వాసుదేవుఁడితఁడు

బళిరయని వీథిఁజనుదెంచు పాండవేయ। పంచకముఁగాంచి రప్పుడప్పౌరులెల్ల.

శా. పాంచాలీచలదృక్ప్రరాభవ భయభ్రాంతిలిన్ నిలన్ లేక మి
న్నంచుల్ ప్రాఁకెడుచేఁపఁ జొపలతనేయంబాడియేయున్నరుం
డంచుం దక్కనబేడసల్ గవిసెనా నప్పార్థుపైఁ బార భా
షాంచచ్చంచలలోచనాంచల నికాయంబంత వ్రాలెన్ వడిన్.

క. అందఱిపైఁజేలెడు పొడ। వందిన తుందిలునమందయాను నభస్స
న్నందన మణిఁగనియందఱి। కిందగుటఁగికాక్షికన్న గిరిపురివారల్.

క. చక్కనివాఁడఁట తెజీ। నెక్కుటకున్ సవతులేదటే కామినియున్
జొక్కనిదొక్కతె లేదఁట। యక్కరొకనుఁగొంద మాదయాకులునకులున్.

క. మదిరాక్షికి నేగురుమగ। లదిరా మదిరాగమీపెకని వదరెదవే
పదుగురు పదియేగురుగా। రిది యొకయాశ్చర్యచర్యయే కామినికిన్.

మ. మెలఁతా కోవెలకుంట నాడుమొకకొమ్మదిద్దనీప్రొద్దు వ
త్తిలెఁగా రెండవకొమ్ముదిద్దుటకుఁ బ్రొద్దేచాలదొక్కంతవా
డల పిల్లల్ నగికొంచుఁజప్పటలు గొట్టంగట్టుకొంగూడఁగాఁ
దలవీడం బరువెత్త నిత్తెఱవ వింతల్ చూడరాలేవుగా.

చ. పసపులుపూయనిమ్ము తెలిపావడపై నునుఁగావిగట్ట ని
మ్మసమ కటీతటీ వటి సమంచితమేఖలయుంచనిమ్ము నె
న్నొసట లసన్మణీఘృణిప్రినూత్నలలంతికవెట్టనిమ్ము వె
క్కసపుఁ బిసాళులిమ్మెఱుఁగుఁగమ్మలు చాలవె ముద్దుగుమ్మకున్.

సీ. గౌరాంగికాచంద్రకావిచామనచాయ చామకేచక్కన చపలనయన
గొప్పాపెకాగట్టి కురుమట్టపుమిటారి కేకాకకేల్జడ కిసలయోష్ఠి
యలఁతిచన్నులదానికా హారవల్లరు లున్నత స్తనికెపోసన్నుతాంగి
బక్కామెకాలేఁత పాటీరపుంబూఁతలావైన లలనకెలసదపాంగ
వారికొకపక్షమునఁ గఱివన్నెకోక। కొప్పుగుండులపేరుబాగొప్పరవికె
చెప్పఁజొప్పగునంచుఁగై సేసిడాసి। సకులు నకులాదులనుజూడ సాగిరచట.

క. చనుదెంచియాంబికేయున। కును గాంధారికిని మ్రొక్కి కుంజరపురిలో
ధనధాన్యవస్తునిస్తుల। ఘనతవసించిరి కుమారకంఠీరవులై.

. తనతనయవర్గమున క।న్ననునసువుగఁ బాండునందన గ్రామణులన్
ఘనఘృణులన్ దినమణులన్। ధనమణులన్ బెద్దతండ్రి దనిసెన్ మనిసెన్.
హస్తిపురములోననై దేఁడులున్నంత। నంతకాత్మజునకు నాంబికేయుఁ

డర్ధరాజ్యమిచ్చి యభిషిక్తుఁ గావించె। సకలబంధుసంఘసమ్మతముగ.

క. అభిషిక్తుఁజేసి యిభపుర। విభుఁడింద్రప్రస్థమనెడునీడిచ్చినఁ బాం
డుభవుండు భీమసేన। ప్రభృతులతో భూమియేలెఁ బ్రాభవలీలన్.

సీ. గంటెడు నేతైనఁ బంటకబ్బనిచేను పిండిపిళ్ళు గాయనిగుంపుపైరు
సేనపాతరకొల్పు లేనిహాళికమూళి బానెడుపాలీని పాఁడియావు
పాడిచితేనెక్కుడఁ బ్రొద్దాయెననిపెద్ద జేజేయిడని ద్విజరాజరాజి
వింతకు బేరుఁడై విజ్ఞవీఁగనిబేరి పుట్టుభోగులుగాని భూభుజులును
బన్నిదమునకుఁ గాన మెప్పట్టునందు। ధరణితరుణి శిరోమణి దారకరణి
తరణిశరణిభవద్ధామ ధర్మరాట్ప్రి। సన్నభుజపీఠిఁ గాపురంబున్నకతన.

ఉ. తమ్ముఁడు దోర్బలాఢ్యుఁడఁట తమ్మునితమ్ముఁడు గార్ముకంబుచే
నిమ్ముహివార్తకెక్కెనఁట యిద్దఱు తక్కినతమ్ములాజిలో
దమ్ములు రేఁచుశూరులఁట దుర్మదవైరుల ధర్మకర్మరుం
డమ్మరొ ధర్మరాజుఁ గొనియాడఁగఁ జెల్లదె యెల్లదేశముల్.

క. ఆపదలుగదలు రాజ్యము। చేపడు జయమబ్బు సిరులు చేరున్ బహుక
న్యాపాణిగ్రహమలవడు। నీపాంచాలీపరిణయమించుకవిన్నన్.

క. అని వైశంపాయనముని। వినిపించినవిని వినీతవిమలాత్మకుఁడా
జనమేజయ జగతీవిభుఁ। డనురాగసుధాబ్ధి నోలలాడుచునుండెన్.

మ. భ్రుకుటీమాత్రకుటీ విలంఘున గళద్భూదేవతాదీనతా
ముకుటీరాజతటీ పటిష్ఠరుచినిర్ముక్తాపరాశాతనూ
ప్రకటీభూత కటీరహాటక పటీపర్యంక హస్తాంబుజా
సుకటీరత్నఘటీ కుచామణితటిత్కుల్ణాలయప్రాంగణా.

క. శితకరపుష్కరిణీ వక। సిత సరసీరుహమరందసేవాహావా
గతచరితదురితవిరహిత। హితమారుత శీతసురభి మృదుపర్యంకా.

మాలిని. దితిసుతనుతకోటీ దేవపూజార్హపేటీ। కృతనటనవధూటీ కీర్తితాగా
శతమఖముఖజూటీ సంచరత్పాదధాటీ। హతనతదురితాటీ కాతి కార్పణ్య

గద్య. ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరస
సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమ
లింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తినామధేయప్రణీతంబైన పాం
పరిణయంబను మహా ప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసః